

చికెన్ ధరలు	
లైవ్	124
డ్రెస్	184
స్కిన్‌లెస్	210
గుడ్డు డజన్	66

ఉష్ణోగ్రత	
గరిష్ఠం	36.0
కనిష్ఠం	23.4

ఆండాళ్ అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం
● నృసింహుడికి కొనసాగిన నిత్య కైంకర్యాలు 7





రైతులకు.. సిబిల్ గుబులు

బ్యాంకులు కచ్చితంగా అమలు చేస్తున్న సిబిల్ స్కోర్ నిబంధన రైతులకు ఇబ్బందికరంగా మారింది. ఆర్‌బీఐ నిబంధన పేరుతో పంటరుణాలకు సైతం సిబిల్ స్కోర్‌ను బ్యాంకులు పరిగణనలోకి తీసుకుంటున్నాయి. సిబిల్ స్కోర్ కనీసం 700 నుంచి 650 పాయింట్లు ఉంటేనే రైతులకు సైతం రుణాలు, ఇతర రుణాలు ఇస్తున్నారు. సిబిల్ నిబంధనతో రైతులు రుణాల కోసం ఇబ్బందిపడుతున్నారు.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)

- 650పాయింట్లు ఉంటేనే రుణం ఇస్తామంటున్న బ్యాంకులు
- మూడేళ్ల రికవరీ ట్రాక్ రికార్డును చూడనున్న బ్యాంకర్లు
- కలవరపడుతున్న చిన్న, సన్నకారు రైతులు
- రుణమాఫీ పథకంతో సిబిల్ స్కోర్ పడిపోయిందనే వాదన

సిబిల్ స్కోర్ నిబంధనతో ప్రధానంగా చిన్న,సన్నకారు రైతులు రుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడింది. రుణాల రికవరీలో మూడేళ్ల ట్రాక్ రికార్డ్ చూస్తున్నామని, ఆ రికార్డు సరిగా ఉంటే రైతులకు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్నా రుణాలు ఇస్తున్నామని బ్యాంకర్లు చెబుతున్నారు.గత రుణాల చెల్లింపుల్లో ఒకటి, రెండు నెలల వ్యత్యాసం ఉన్నా రుణాలు మంజూరు చేస్తున్నామని పేర్కొంటున్నారు. అయితే చిన్న, సన్నకారు రైతులు చాలామందికి ట్రాక్ రికార్డు ఉండడం లేదు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రంలో రుణమాఫీ పథకం దశలవారీగా అమలు చేయడంతో పంటరుణాలు పొందిన రైతులందరికీ రుణాల మాఫీకి ఐదేళ్ల సమయం పట్టింది. అదే విధంగా వడ్డీల భారమూ ఎక్కువైంది. దీంతో పలువురు చిన్న, సన్నకారు రైతులు వడ్డీలు చెల్లించలేక, రుణాలు రెన్యువల్ కూడా చేయించుకోలేకపోయారు. దీంతో పెనాల్టీలు కలుపుతూ వచ్చిన బ్యాంకర్లు ఆ రైతుల ఖాతాలను డీఫాల్టర్ కింద, నిరర్ధక ఆస్తుల కింద ప్రకటించారు. దీంతో ఇటీవల జరిగిన రుణమాఫీ పథకంలో సైతం ఈ రైతుల పేర్లను జాబితాల్లో చేర్చకపోవడంతో వారంతా రుణమాఫీ పథకానికి దూరమయ్యారు. అదేవిధంగా ఈ ఏడాది అమలైన రుణమాఫీ పథకం సైతం విడతల వారీగా కొనసాగడంతో రైతులంతా సకాలంలో వడ్డీగానీ, అసలుగానీ చెల్లించలేదు. దీంతో రుణఖాతాల..

- మిగతా 7వ పేజీలో...


సిబిల్ స్కోర్ ఉంటేనే రుణం ఇస్తున్నారు



రైతులకు అప్పు ఇవ్వాలన్నా బ్యాంకులో సిబిల్ స్కోర్ చూస్తున్నారు. 700 పాయింట్లు ఉంటేనే రుణాలు ఇస్తున్నారు. బంగారం తాకట్టు రుణాలకు సైతం సిబిల్ స్కోర్ పరిశీలించిన తర్వాతే రుణం మంజూరు చేస్తున్నారు. రుణమాఫీ పథకం కింద ఉన్న రైతులకు ప్రభుత్వం విడతలవారీగా మాఫీ చేసింది. దీంతో ఈ పథకం కింద అర్హులైన వారిలో ఎక్కువ మందికి సిబిల్ స్కోర్ పడిపోయింది. దీంతో వారికి కొత్త రుణాలు రాలేదు. మళ్లీ నాలుగైదు నెలలపాటు లావాదేవీలు నిర్వహించి సిబిల్ స్కోర్ పెంచుకుంటేనే రుణాలు మంజూరు చేస్తున్నారు.


- చీకూరి గోవిందరావు, రైతు, గోపాలపురం, హుజూర్‌నగర్

రైతులను ఇబ్బంది పెట్టడం సమంజసం కాదు



రైతులకిచ్చే పంటరుణాలకు సిబిల్ స్కోర్ నిబంధన విధించడం సమంజసం కాదు. దీంతో చిన్న, సన్నకారు రైతులు పెద్దసంఖ్యలో బ్యాంకు రుణాలు పొందలేక ప్రైవేట్ వడ్డీవ్యాపారులని ఆశ్రయిస్తున్నారు. సిబిల్ స్కోర్‌పై రైతులకు చాలామందికి అవగాహన లేదు. పంటరుణాల విషయంలో తక్షణం సిబిల్ స్కోర్ నిబంధనను తొలగించాలి. ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి సారించి బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలివ్వాలి.

- కక్కిరేణి నాగయ్య, రైతుసంఘం నాయకుడు, సూర్యాపేట



విద్యుత్‌శాఖలో...

కమీషన్ల గోల

- ఆ సార్లు వసూళ్లలో ఘనాపాటీలు
- విద్యుత్‌శాఖలో కమీషన్ల పంచాయితీ
- గొడవలకు దారితీస్తున్న పంపకాల్లో తేడాలు

నల్లగొండ/నల్లగొండ టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ఆ సార్ల రూటే సపరేటు.. లక్షల్లో జీతాలు వస్తున్నా అమ్యామ్యాలు మాత్రం మరవడంలేదు. రైతులకు, ప్రజలకు సేవ చేయడాన్ని మరిచి కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తూ కమీషన్లు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలోని సర్కిల్ కార్యాలయంతో పాటు డివిజన్ కార్యాలయమైన నల్లగొండ, దేవరకొండ, మిర్యాలగూడలో కాంట్రాక్టర్ల దగ్గర కొందరు అధికారులు కమీషన్లు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రతీ పనికి ఓ ధర నిర్ణయించినట్టు గుప్పుమంటోంది. కాంట్రాక్టర్లు కమీషన్లు ఇస్తుండటంతో నాణ్యత లేని పనులు నిర్వహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కొద్ది రోజులుగా విద్యుత్‌శాఖ ప్రధాన కార్యాలయంలో కమీషన్ల కోసం పెద్ద ఎత్తున పంచాయితీ నడుస్తున్నట్టు సమాచారం. అంతా ఆన్‌లైన్‌లోనే, పారదర్శకంగా టెండర్లను నిర్వహించి కాంట్రాక్ట్ అప్పగిస్తున్నామనిచెబుతున్నా అధికారుల లోగుట్టు మాత్రం వేరేలా ఉంది.

లోపాయికారీ అగ్రిమెంట్లతో దందా

ఆన్‌లైన్ టెండర్లు అని చెబుతూనే కొందరు అధికారులు కాంట్రాక్టర్లతో లోపాయికారి అగ్రిమెంట్‌లతో కమీషన్లు ముక్కుపిండి వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో పంపకాల్లో తేడాలు వచ్చి అధికారులు తరచూ వారిలో వారు గొడవలకు దిగుతున్నట్లు సమాచారం.సదరు కాంట్రాక్ట్‌పనులు ఎవరికి వచ్చినా ముడుపులు చెల్లించక తప్పడంలేదని తెలుస్తోంది. చివరికి అగ్రిమెంట్ విషయంలో కూడా రూ.2వేలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. రోజూ జరిగే అగ్రిమెంట్‌ల ద్వారా వచ్చే సొమ్మును ప్రతి అధికారికి వాటా వెళ్తున్నట్టు శాఖలో గుప్పుమంటోంది. అగ్రిమెంట్ ద్వారా వచ్చే సొమ్ము నుంచి ఓ ఉన్నతాధికారికి రూ.500, ఆ తరువాత స్థాయి అధికారులకు రూ.400చొప్పున,కిందిస్థాయి వారికి రూ.200, కంప్యూటర్ ఆపరేటర్ స్థాయివారికి రూ.100చొప్పున ముడుతున్నట్టు తెలిసింది. ఈ సొమ్మును చెల్లిస్తేనే శాఖలో పని అవుతుందని కాంట్రాక్టర్లే చెబుతున్నారు. గత కొన్ని నెలలుగా విద్యుత్‌శాఖలో..

- మిగతా 8వ పేజీలో...

కాంగ్రెస్ పార్టీలోనే బడుగులకు న్యాయం

పశుసంవర్ధక, క్రీడలు, యువజనశాఖ మంత్రి వాకిటి శ్రీహరి



నకిరేకల్‌లో మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

నకిరేకల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీలోనే బడుగులకు సరైన న్యాయం జరుగుతుందని పశుసంవర్ధక, క్రీడలు, యువజనశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం నకిరేకల్‌లోని పన్నాలగూడెంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ సంస్థాగత సమావేశంలో మంత్రి మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ న్యాయం చేస్తుందని, తాను పార్టీ కార్యకర్తగా, సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, ఎమ్మెల్యేగా పనిచేశానన్నారు. కాంగ్రెస్‌కు చేసిన సేవలను గుర్తించి పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రి పదవి ఇచ్చారన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, సామాన్య కార్యకర్తగా నిబద్ధతతో పార్టీ కోసం పనిచేసిన శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వడం సంతోషకరమన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, రాష్ట్ర డెయిరీ అభివృద్ధి సంస్థ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, పన్నాల రాఘవరెడ్డి, బచ్చుపల్లి గంగాధర్‌రావు, చెవుగోని శ్రీనివాస్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు. కాగా, మంత్రి శ్రీహరి మాట్లాడుతున్న సమయంలో భారీ వర్షం వచ్చినా ఆయన ప్రసంగించారు.

మంత్రి శ్రీహరిని కలిసిన నాయకులు

నార్కట్‌పల్లి: మంత్రి శ్రీహరిని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, దూదిమెట్ల సత్తయ్య, బండా సాగర్‌రెడ్డి, వడ్డే భూపాల్‌రెడ్డి, సట్టు సత్తయ్య, జెరిపోతుల భరత్, తదితరులు ఉన్నారు.

భూ భారతిపై రైతులకు అవగాహన కల్పించాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. భూభారతి చట్టంతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, వీటిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనిపై రైతులలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత పీఏసీఎస్‌లపై ఎంతో ఉందన్నారు. ప్రతీ ఒక చైర్మన్ వారి పరిధిలోని రైతులకు చట్టాన్ని వివరించి కలిగే ప్రయోజనాలు తెలియజేయాలన్నారు. గతంలో ధరణిలో దొర్లిన లోపాలను భూభారతి ద్వారా పరిష్కరించుకోవచ్చొన్నారు. డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలులో ప్రాథమిక సహకార సంఘాలు ఎంతో కృషిచేశాయన్నారు. అయితే నాలుగు సీజన్‌ల నుంచి దీనికి సంబంధించిన కమీషన్ విడుదల కాకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వెంటనే కమీషన్ మొత్తాన్ని విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి డీఆర్‌వో అశోక్‌కుమార్, డీసీవో పత్యానాయక్, పౌరసరఫరాలశాఖ డీఎం హరీష్, పీఏసీఎస్ చైర్మన్లు ఆలకుంట్ల నాగరత్నం రాజు, తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమశాఖ డీడీగా శశికళ

నల్లగొండటౌన్,జూన్ 13(ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీడైరెక్టర్‌గా బి.శశికళ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు మెదక్ జిల్లా డీఎస్‌సీడీవోగా పనిచేస్తూ ఆమె పదోన్నతిపై నల్లగొండ ఎస్‌సీడీడీగా నియమితులయ్యారు. కాగా, కొంతకాలంగా ఖాళీగా ఉన్న డీడీ పోస్టును ఇన్‌చార్జితో నెట్టుకొస్తున్నారు. ఇన్‌చార్జి డీడీ అయిన హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్ నుంచి శశికళ బాధ్యతలు తీసుకున్నారు.

ఉద్యాన, వాణిజ్య పంటలు సాగు చేయాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



అంజీర పంటల వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

తిప్పర్తి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): రైతులు ఉద్యాన, వాణిజ్య పంటలు సాగు చేసి లాభాలను పొందాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మండల పరిధిలోని అంతయ్యగూడెం గ్రామానికి చెందిన కమలాకర్‌రెడ్డి అనే రైతు తొమ్మిది ఎకరాల్లో అంజీర పంటను 15 నెలలుగా సాగు చేస్తుండగా, పంటను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. రైతుతో మాట్లాడి పంట వివరాలు, సాగు విధానం, నీటి పారుదల విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎకరాకు సుమారు రూ.2లక్షల పెట్టుబడి వచ్చిందని, ఎకరాకు నాలుగు టన్నుల దిగుబడి వస్తోందని, తద్వారా రూ.1.20లక్ష లాభం వస్తోందని రైతు వివరించాడు. పంటకు డ్రిప్ విధానంలో సాగునీరు అందిస్తున్నాని, స్థానిక మార్కెట్‌తో పాటు బెంగుళూరు, చెన్నై వంటి నగరాలకు దిగుబడి పంపిస్తున్నట్టు తెలిపాడు. గతంలో బొప్పాయి. వంకాయ తదితర పంటలు కూడా సాగుచేసినట్టు వివరించాడు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా రైతు ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించి దాని ద్వారా మార్కెటింగ్ విధానాన్ని ముందుకు తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఉద్యానశాఖ అధికారి అనంతరెడ్డిని ఆదేశించారు. పప్పు ధాన్యాలు పండించే రైతుల పంటలకు బ్రాండింగ్ కల్పించే విషయమై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలన్నారు. అనంతరం రైతు దంపతులైన కమలాకర్‌రెడ్డి, సుగుణమ్మను కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ఆమె వెంట తహసీల్దార్ పరుశురామ్ ఉన్నారు.

ఆరోగ్యకేంద్రాల ద్వారా మరిన్ని సేవలు అందాలి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా మరిన్ని సేవలు ప్రజలకు అందాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం తిప్పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని పలు రిజిస్టర్లను పరిశీలించారు. సాధారణ ప్రసవాలు, ఏఎన్‌సీ వివరాలు మండల వైద్యాధికారి ఎం.ప్రదీప్‌బాబును అడగ్గా, శుక్రవారం వరకు 40 ఏఎన్‌సీలు, గత నెలలో ఒక సాధారణ ప్రసవం చేసినట్టు వివరించారు. సాధారణ ప్రసవాలు పెంచి రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు. అనంతరం నూతనంగా నిర్మించిన ఆస్పత్రి భవనాన్ని, మండలంలో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఆమె వెంట వైద్యులు డాక్టర్ మమత, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

ఇబ్రహీంపేటను పంచాయతీగా నోటిఫై చేశాం

జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య



నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేస్తున్న డీపీవో వెంకయ్య

నార్కట్‌పల్లి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): హాలియా మునిసిపాలిటీలో గతంలో విలీనమైన ఇబ్రహీంపేట గ్రామాన్ని డీనోటిఫై చేసి తిరిగి గ్రామ పంచాయతీగా చేస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య తెలిపారు. దీనికి సంబంధించిన మార్పిడి ప్రక్రియ పూర్తికావచ్చిందని పేర్కొన్నారు. శుక్రవారం నార్కట్‌పల్లి పంచాయతీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. పంచాయతీ రికార్డులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శి సుభాన్‌కు సూచనలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు ప్రతీ రోజు ఉదయం 11 గంటల లోపు డీఎస్‌ఆర్‌లో హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. సహేతుక కారణాలు చూపకుండా హాజరు వేయకపోతే ఆ రోజును సెలవుగా పరిగణిస్తామన్నారు. ఇదే అలవాటుగా కొనసాగితే ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులపై గ్రూప్ చార్జెస్ తీసుకుంటామని హెచ్చరించారు. వానాకాలం సీజన్‌లో పంచాయతీల పరిధిలో పారిశుధ్య వ్యవస్థను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ పౌడర్, సున్నం తదితరాలను నిల్వ ఉంచుకోవాలని, వీటన్నింటినీ టెండర్ ద్వారా జీపీలకు సరఫరా చేస్తున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శులకు పెండింగ్ బిల్లుల చెల్లింపును కమిషనర్ దృష్టికి తీసుకువెళ్తున్నామన్నారు. జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో 92శాతం ఇంటి పన్నులు వసూలు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు, మార్గదర్శకాలకు భిన్నంగా ఎవరైనా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యమకారులు

నల్లగొండ టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పెన్షన్‌తో పాటు ఇంటి స్థలం మంజూరు చేయాలని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్‌రెడ్డి, టీజేఏసీ జిల్లా నేత తోట నరసింహాచారి డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎంతోమంది పోరాట ఫలితంగా స్వరాష్ట్రం ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఉద్యమకారులను విస్మరించిందని, కాంగ్రెస్ గత ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 200 గజాల ఇంటి స్థలం, హెల్త్‌కార్డు, గౌరవ వేతనం, బస్‌పాస్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇందూరు సాగర్, గుండెబోయిన నాగేశ్వరరావు, వంటిపాక యాదగిరి, వెంకటేశం, జి.యాదగిరి, ఎల్.క్రాంతికుమార్, ధీరావత్ వీరానాయక్, బి.నర్సింహులు, రాపోలు శ్రీనివాసులు, కల్లూరి అయోధ్య, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీలకు పంపాలి

స్త్రీశిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి



వెలమకన్నె గ్రామంలో కిచెన్ గార్డెన్‌ను పరిశీలిస్తున్న కృష్ణవేణి

గట్టుప్పల్,జూన్ 13(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో 30 నెలలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని స్త్రీశిశు సంక్షేమ అధికా రి కృష్ణవేణి అన్నారు. శుక్రవారం గట్టుప్పల్ మండల పరిధిలోని వెలమకన్నె గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో 'అమ్మ మాట-అంగన్‌వాడీ' బాట లో భాగంగా పోషణ వాటిక కిచెన్ గార్డెన్ నిర్వహించారు. చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించి ఆమె మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రా ల్లో బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేస్తోందన్నారు. కార్యక్రమంలో మునుగోడు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో లావణ్యకుమారి, ఏసీడీపీవో వెంకటమ్మ, సూపర్‌వైజర్ శివేష, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు సుభాష్ మహేష్, వీవోఏ స్వరాజ్యం, రిజ్వాన, వీ వో అధ్యక్షురాలు మీరాబీ, అంగన్‌వాడీ టీచర్స్ వనజ, సంతోష, రావుల ఎల్లప్ప, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికి

రేషన్‌కార్డు

- ఇప్పటికే 31,550 మందికి కొత్త కార్డులు
- జిల్లా పౌరసరఫరాల అధికారి జి.వెంకటేశం



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జి ల్లా పౌరసరఫరాల అధికారులు అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్‌కార్డులు అం దించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పౌరసరఫరాల శా ఖ, రెవెన్యూశాఖ సమన్వయంతో కొత్త కార్డులు జారీ చేస్తున్నారు. 'ప్రజాపాలన'లో 41,806 దరఖాస్తులు రాగా, ఇప్పటి వరకు 31,550 కొత్త కార్డులను మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా పౌరసరఫరాల అధికారితో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ విశేషాలు ఇలా..

- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: రేషన్‌కార్డుల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి?

డీఎస్‌వో: జిల్లా వ్యాప్తంగా 41,806 దరఖాస్తులు వచ్చాయి. అందులో 819 దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించాం. ఇప్పటి వరకు 31,550 మం ది దరఖాస్తులకు కొత్త కార్డులను మంజూరు చేశాం. ప్రస్తుతం ఇన్‌స్పెక్టర్ లాగిన్‌లో 9,420 దరఖాస్తులు ఉండగా, తహసీల్దార్ లాగిన్‌లో 498, డీఎస్‌వో లాగిన్‌లో 195 వరకు ఉన్నాయి. రోజుకు కొన్ని చొప్పున ఆన్‌లైన్‌లో కార్డులు మంజూరు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మూడు నెలల కాలానికి ఎంత రేషన్ బియ్యం పంపిణీ జరుగుతోంది?

డీఎస్‌వో: జిల్లాలో మూడు నెలల కాలానికి 26వేల మెట్రిక్ టన్నులకుపైగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నాం. సన్నబియ్యం చురుకుగా సాగుతోంది. ఇప్పటికే 60శాతం మేరకు బియ్యం పంపిణీ పూర్తయింది. ఈ నెలాఖరు వరకు బియ్యం పంపిణీ పూర్తిచేస్తాం.

ఆంధ్రజ్యోతి: కొత్త కార్డులు వచ్చిన వారికి బియ్యం పంపిణీ జరుగుతుందా?

డీఎస్‌వో: కొత్తగా కార్డులు మంజూరైన వారికి బియ్యం పంపిణీ జరుగుతుంది. మే నెల 20వరకు కొత్త కార్డులు జారీ అయిన వారికి రేషన్ బియ్యం అందుతుంది. ఆ తరువాత కొత్తగా వచ్చిన వారందరికీ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తాం. వారందరికీ ప్రభుత్వ ఆదేశాల మేరకు బియ్యం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తాం. ప్రస్తుతం మే నెల 20వ తేదీ వరకు కొత్త కార్డులు వచ్చిన వారికి బియ్యం పంపిణీ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎంత వరకు వచ్చింది?

డీఎస్‌వో: జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు విజయవంతంగా పూర్తయ్యాయి. 6లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వరంగ సంస్థలు కొనుగోలు చేశాయి. అందులో 5,79,125మెట్రిక్ టన్నుల దొడ్డురకాన్ని కొనుగోలు చేయగా, 21,232 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేశాం. మొత్తం 3,221మంది రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేశాం. సన్నరకం ధాన్యానికి రూ.8.91కోట్ల బోనస్ చెల్లించనున్నాం.

చదువుకొనలేక

విద్యా హక్కు చట్టం అమలేదీ?

● పేద విద్యార్థులకు దూరమవుతున్న కార్పొరేట్ విద్య
● రూ. లక్షలు వెచ్చించాల్సిన దుస్థితి
● చట్టం అమలును పర్యవేక్షించని అధికారులు

పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యనందించేందుకు ప్రభుత్వం సంకల్పించింది. పేద విద్యార్థులు కూడా ఉచితంగా ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్యనభ్యసించాలని భావించింది. అందు కోసం విద్యాహక్కు చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు సమకూర్చి నాణ్యమైన విద్యనందించేందుకు ఈ చట్టం దోహదపడనుంది. కానీ క్షేత్రస్థాయిలో విద్యాహక్కు చట్టం అమలుకు నోచుకోవడంలేదు. ఈ చట్టం ప్రకారం నిర్బంధ విద్య అందించాల్సి ఉండగా, అమలు కావడంలేదు. చట్టం అమల్లోకి వచ్చి ఏళ్లు గడుస్తున్నా అమలు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారు.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట(కలెక్టరేట్)

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1000కు పైగా ప్రైవేట్ విద్యా సంస్థలున్నాయి. ఆ సంస్థల్లో సుమారు 2లక్షలకు పైగా విద్యార్థులు వివిధ తరగతుల్లో విద్యనభ్యసిస్తున్నారు. వీటితోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2,600 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ఈ పాఠశాలల్లో 3లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పలుచోట్ల విద్యార్థుల సంఖ్యకు సరిపడా మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవు. అంతేగాక తాగునీటి వసతి కూడా లేదు. వీటితోపాటు విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేకపోవడంతో ఆరుబయటే విద్యా బోధన చేస్తున్నారు. ఇంకా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అనేక పాఠశాలల్లో సమస్యలు తిష్ఠ వేశాయి.

అమలుకు నోచని విద్యా హక్కు చట్టం

విద్యాహక్కు చట్టం క్షేత్రస్థాయిలో అమలుకు నోచడంలేదు. 2010 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి విద్యాహక్కు చట్టం జమ్మూకాశ్మీర్ రాష్ట్రాలు మినహా అన్ని రాష్ట్రాల్లో అమల్లోకి వచ్చింది. ఈ చట్టంలో ఏడు అధ్యాయాలు, 38 సెక్షన్లను పొందుపర్చారు. 6 నుంచి 14ఏళ్ల వయస్సుగల చిన్నారులకు ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాల్సి ఉంది. ప్రాథమిక విద్యను పూర్తిగా ఉచితంగా అందించాలి. ప్రాథమిక విద్యను అందించడంలో ఎలాంటి ఫీజులు తీసుకోకూడదు. కానీ ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక మొత్తంలో ఫీజులు వసూలుచేస్తున్నారు. ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25శాతం సీట్లను పేద విద్యార్థులకు ఉచితంగా కేటాయించాల్సి ఉంది. కానీ ఏ విద్యాసంస్థలో కూడా అమలు కావడంలేదు. చేసేది లేక తల్లిదండ్రులు ఫీజులు చెల్లించి విద్యార్థులకు చదువు చెప్పించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రైవేటు ఫీజులను నియంత్రించేందుకు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, పశ్చిమబెంగాల్, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తెచ్చి ఫీజులను నియంత్రించాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం కూడా వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న తరహాలోనే పటిష్ఠమైన చట్టాన్ని తేవాలని ఆలోచన చేస్తుంది. అందులో భాగంగా గతంలో ఏర్పాటు చేసిన ఆచార్య తిరుపతిరావు కమిటీ సిఫారసులను పరిశీలించింది. దీంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం పలువురు మంత్రులతో కమిటీని ఏర్పాటుచేసింది. అనంతరం విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసి నివేదిక కోరింది. నివేదిక ప్రకారం ఫీజులను నియంత్రించేందుకు మంత్రుల కమిటీ చర్యలు చేపట్టినా నేటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

కార్పొరేట్ విద్య దూరం

పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య దూరమవుతుంది. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాల్సి ఉంది. కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా విద్యాశాఖాధికారి కన్వీనర్‌గా ఆడిట్ అధికారి సభ్యుడిగా కమిటీ ఉండనుంది. ఈ కమిటీ నిర్ణయించిన ప్రకారమే ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులు వసూలు చేయాల్సి ఉంది. కానీ ఎక్కడ కూడా కమిటీ నిర్ణయాలు అమలు కావడంలేదు. విద్యాసంస్థల యజమాన్యాల విద్యార్థుల నుంచి వసూలు చేసిన ఫీజులో 50శాతాన్ని ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది వేతనాలకు ఖర్చు చేయాలి. అదేవిధంగా 15శాతం నిధులను పాఠశాల నిర్వహణ, 15శాతం నిధులను సంక్షేమానికి, మరో 15 శాతం నిధులను పాఠశాల అభివృద్ధికి కేటాయించాలి. మిగిలిన 5శాతాన్ని మాత్రమే విద్యాసంస్థల యాజమాన్యాలు లాభంగా తీసుకోవాల్సి ఉంది. కానీ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఎంతోమంది అనర్హులను ఉపాధ్యాయులుగా నియమించుకున్నారు. వారికి ఎక్కువ మొత్తంలో వేతనాలు చెల్లిస్తున్నారు. అంతేకాక ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యాసంస్థల్లో వసతుల్లేవు.

రూ.లక్షలు వెచ్చించి మరీ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విద్యాహక్కు చట్టం పకడ్బందీగా అమలుకు నోచకపోవడంతో పేద విద్యార్థులు రూ.లక్షలు వెచ్చించి విద్యనభ్యసిస్తున్నారు. ప్రతీ ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25శాతం సీట్లను ఉచితంగా పేద విద్యార్థులకు కేటాయించాల్సి ఉంది. కానీ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఒక సీటును కూడా పేదలకు కేటాయించడం లేదు. దీంతో నర్సరీ తరగతిలోనే ప్రైవేట్ విద్యా సంస్థల్లో రూ. 6 వేల నుంచి 15వేల వరకు వసూలు చేస్తున్నారు. ఈ విధంగా 10వ తరగతి విద్యార్థి నుంచి రూ.50వేల నుంచి రూ.లక్షకు పైగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇవి కాక ఇతర ఖర్చులు కూడా ప్రైవేట్ విద్యా సంస్థల్లో వసూలు చేస్తున్నారు. చేసేది లేక విద్యార్థుల తల్లిదండ్రులు డబ్బులు వెచ్చించి విద్యార్థుల భవిష్యత్ కోసం ఆర్థిక భారాన్ని మోస్తున్నారు.

కొరవడిన అధికారుల పర్యవేక్షణ



విద్యా హక్కు చట్టాన్ని క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా పర్యవేక్షించాల్సిన అధికారులు ఆ దిశగా ప్రయత్నించడంలేదు. ప్రాథమిక విద్యను ప్రభుత్వ విద్యాలయాలల్లో ఉచితంగా అందించాల్సి ఉంది. అదే ప్రైవేట్ విద్యాసంస్థల్లో అయితే 25శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించి ఎలాంటి ఫీజులు వసూలు చేయకూడదు. తోటి విద్యార్థులతోపాటు విద్యలో రాణించేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాల్సి ఉంది. అంతేకాకుండా ప్రత్యేకావసరాలు గల పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సి ఉంది. విద్యార్థులపై శారీరక, మానసిక వేధింపులకు పాల్పడకూడదు. పాఠశాలల్లో పాఠశాల యజమాన్య కమిటీలను ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి ఉంది. విద్యాహక్కు చట్టం ప్రకారం ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు 60మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు, ఆపైన 90మంది విద్యార్థులు ముగ్గురు ఉపాధ్యాయులు ఈ విధంగా విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులను కూడా నియమించుకోవాల్సి ఉంది.



తిరుపతిరావు కమిటీ సిఫారసులేవీ?

విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు గతంలో తిరుపతిరావు కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలోని సభ్యులు పలు రాష్ట్రాల్లో పర్యటించి అక్కడ అమలవుతున్న విధానాలను అధ్యయనంచేసి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. ఆ నివేదిక ప్రకారం ప్రైవేటు విద్యా సంస్థలు, వారి స్కూలు ఫీజులను ప్రతి ఏడాది 10 శాతం పెంచుకోవచ్చని తెలిపారు. 10 శాతం దాటితే యాజమాన్యం ఖర్చు చేసే ప్రతీ రూపాయి బ్యాంకు లావాదేవీల ద్వారానే జరగాలని సూచించారు. ఈ మేరకు కమిటీ 2018లో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది. అయితే పలు పాఠశాలల యాజమాన్యాలు మాత్రం కమిటీ నిబంధనలను కొన్నేళ్ల పాటు అమలుచేశాయి. ప్రస్తుతం ఏ ఒక్క పాఠశాల కూడా పాటించడం లేదు.

పక్కాగా అమలు చేయాలి



విద్యాహక్కు చట్టాన్ని అధికారులు పక్కాగా అమలు చేయాలి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలి. పేద విద్యార్థులకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఉచితంగా విద్యనందించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యనందించేందుకు చర్యలు చేపట్టాలి. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలి.

ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సూర్యాపేట

ట్రాన్స్‌ఫార్మర్ సామగ్రి చోరీ



పాలకవీడులో ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసిన దుండగులు

పాలకవీడు, జూన్13 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా పాలకవీడులో చోరీ జరిగింది. గురువారం రాత్రి మండలకేంద్రంలోని జాన్‌పహాడ్‌రోడ్డులో ఉన్న రెండు 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను దిమ్మ మీద నుంచి కిందకు దించి, వాటిని ధ్వంసం చేసి అందులో ఉన్న విలువైన కాపర్, ఇతర సామగ్రిని అపహరించుకుపోయారు. గమనించిన రైతులు వెంటనే పోలీస్, విద్యుత్ అధికారులకు సమాచారు. ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. గత సంవత్సరం కూడా మండలకేంద్రంలో ఇలాంటి ఘటనలే జరగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దేవాలయంలో హుండీ చోరీ

నడిగూడెం: మండలంలోని వేణుగోపాలపురం గోపయ్య, తిరుపతమ్మ దేవాలయంలో హుండీ చోరీ జరిగినట్లు దేవాలయ చైర్మన్ దారపునేని రామయ్య శుక్రవారం తెలిపారు. దేవాలయం గేటు తాళం పగలకొట్టి లోపలికి చొరబడి హుండీలోని నగదును ఎత్తుకెళ్లారని ఆయన తెలిపారు. దాదాపు రూ.10 వేలు పైనే హుండీ ఆదాయం చోరీ అయినట్లు వివరించారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

వలిగొండ, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు శుక్రవారం తీవ్రంగా గాయపడ్డాడు. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అనిల్ తన అత్తగారిల్లు అయిన రామన్నపేట మండలం పల్లివాడకి వెళుతుండగా వలిగొండ మండలం అక్కంపల్లి పరిధిలోకి రాగానే రహదారిపై ఉన్న గుంతలో బైక్ పడగా ఎదురుగా వచ్చిన లారీ తన కాలుపై నుంచి వెళ్లింది. తీవ్రంగా గాయపడిన అతన్ని మెరుగైన వైద్యం కోసం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించించినట్లు తెలిపారు.

రైలుకింద పడి యువకుడి ఆత్మహత్య




నిషాంత్(ఫైల్)

నిడమనూరు, తిప్పర్తి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం ముప్పారం గ్రామానికి చెందిన గోశెట్టి నిషాంత్(28) నల్లగొండ సమీపంలో కేశరాజుపల్లి వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన గోశెట్టి శంకరయ్య, నాగమణి దంపతుల కుమారుడు నిషాంత్ గతంలో హాలియాలో బైక్ మెకానిక్‌గా పని చేసేవాడు. ఆ సమయంలో హైదరాబాద్‌లో ఓ హిజ్రాతో పరిచయం ఏర్పడటంతో ఇద్దరూ పెళ్లి చేసుకున్నారు. అనంతరం ఇద్దరు విడిపోవడంతో హిజ్రా హైదరాబాద్‌లోని తన అపార్ట్‌మెంట్‌లో ఆత్మహత్య చేసుకుంది. దీంతో హైదరాబాద్‌లోని మీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో నిషాంత్‌పై నమోదైన కేసును ఇటీవలే కోర్టులో కొట్టేశారు. శంకరయ్య కుటుంబ సభ్యులు కొంతకాలంగా నల్లగొండలో ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. నిషాంత్ కూడా ఓ ఆటో కొని పట్టణంలో నడుపుకుంటూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్నాడు. ఈక్రమంలో వారం రోజుల క్రితం అదృశ్యమైన నిషాంత్ శుక్రవారం ఉదయం నల్లగొండలో రైలు పట్టాల వద్ద శవమై పడి ఉన్నాడు. రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ సంఘటన మృతుడి కుటుంబంలో విషాదాన్ని నింపింది. మృతుడికి భార్య శిరీష, ఏడాది కుమారుడు ఉన్నారు. నిశాంత్ తండ్రి శంకరయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ఐ బి.రామకృష్ణ తెలిపారు.

తాటి చెట్టుపై నుంచి పడి

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



ఘటనాస్థలిలో గాయపడిన శ్రీను

నకిరేకల్, జూన్ 13, (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన కొప్పు పెద్ద శ్రీను(45) అనే గీత కార్మికుడు శుక్రవారం ఉదయం తాటిచెట్టుపై నుంచి కిందపడడంతో తీవ్రగాయాలయ్యాయి. తాటిచెట్టు పైకి ఎక్కిన సమయంలో చెట్టు అకస్మాత్తుగా కూలిపోవడంతో తాటిచెట్టుతోపాటు ఆయన కిందపడిపోయాడు. తీవ్ర గాయాలైన ఆయనను చికిత్స కోసం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన కిత్స కోసం హైదరాబాద్ తరలించినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. పెద్దశ్రీనుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గీత వృత్తే జీవనాధారంగా బతుకుతున్న పెద్దశ్రీనును ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

పనులు నిలిచి రెండేళ్లయినా

● వైజాగ్ కాలనీలో నిలిచిన ఎకోటూరిజం పనులు ● పనులు పూర్తయితే పర్యాటక కేంద్రంగా అభివృద్ధి ● టెండర్లు పిలవాలని డిమాండ్

దేవరకొండ, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని నేరేడుగొమ్ము మండలం కృష్ణానది పరివాహక ప్రాంతం వైజాగ్‌కాలనీలో ఎకోటూరిజం పనులు నిలిచిపోయాయి. అటవి అభివృద్ధి కార్పొరేషన్, టూరిజంశాఖ ఆధ్వర్యంలో ఎకోటూరిజం పనులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శంకుస్థాపనచేసి ప్రారంభించారు. రెండేళ్లుగా టూరిజం పనులు నిలిచినా, పట్టించుకునే వారే కరువయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వైజాగ్‌కాలనీలో 17 ఎకరాల స్థలంలో రూ.3.60కోట్లతో ఎకోటూరిజం పనులకు శంకుస్థాపన చేశారు. కానీ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి వదిలేయడంతో ప్రస్తుతం పనులు నిలిచిపోయాయి.

మళ్లీ టెండర్లు పిలుస్తారా?

కాంగ్రెస్ ప్రభుత్వం ఎకోటూరిజం అభివృద్ధిపై దృష్టి సారించింది. దేవరకొండ నియోజకవర్గంలోని వైజాగ్‌కాలనీ ఎకోటూరిజానికి మళ్లీ టెండర్లు పిలిచి పనులు పునః ప్రారంభిస్తారనే ఆశాభావాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ కొండలు, మధ్యలో కాలనీ, కాలనీకి ఆనుకొని కృష్ణానది ప్రవహిస్తుంది. ప్రకృతి అందాలను తిలకించేందుకు హైదరాబాద్, మహబూబ్‌నగర్, వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు సెలవు రోజుల్లో ఆనందంగా గడుపుతుంటారు. వైజాగ్‌కాలనీ కృష్ణానది తీరాన ఉండడం, ఆహ్లాదకర వాతావరణంతోపాటు పర్యాటకులకు చేపలు కూడా రుచికరంగా దొరుకుతుండడంతో వంటలు చేసుకొని ఆరగించి వెళుతుంటారు. హైదరాబాద్ నుంచి 150 కిలోమీటర్లు, కొండమల్లేపల్లి నుంచి 53 కిలోమీటర్ల దూరంలో వైజాగ్‌కాలనీ ఉంది. దేవరకొండ నుంచి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న పోలేపల్లి గేటు నుంచి నేరేడుగొమ్ము, పెద్దమునిగల్ గ్రామాలమీదుగా వైజాగ్‌కాలనీకి చేరుకోవచ్చు. వైజాగ్‌కాలనీలో ఏపీలోని విశాఖపట్నానికి చెందిన వలస కుటుంబాలు గత 40 ఏళ్ల క్రితం వచ్చి స్థిరపడ్డాయి. నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ పరిసర ప్రాంతాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని నాటు పడవలపై వెళ్లి చేపలవేట ద్వారా జీవనం కొనసాగిస్తున్నారు. 400 కుటుంబాలు నివాసం ఉంటుండగా వందకుపైగా పడవలు ఉన్నాయి.

నేరేడుగొమ్ము మండలం వైజాగ్‌కాలనీలో ఎకోటూరిజం ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలం



ఎకోటూరిజం పూర్తయితే..

ఎకోటూరిజం పూర్తయితే వైజాగ్‌కాలనీ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుంది. పర్యాటకులు దేవరకొండ ఖిల్లాను సందర్శించి వైజాగ్‌కాలనీకి చేరుకోవచ్చు. అక్కడి నుంచి కృష్ణమ్మ అందాలను వీక్షించి 45కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవరచర్ల మునుస్వామి దేవాలయాన్ని, గాజుబేడం గుహలను సందర్శించవచ్చు. ప్రభుత్వం నిలిచిపోయిన ఎకోటూరిజం పనులను ప్రారంభించి పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలని మత్స్యకారులు, మండల ప్రజలు కోరుతున్నారు.

పర్యాటకుల రద్దీ పెరుగుతుంది



గత ప్రభుత్వ హయాంలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని చూశారు. కానీ అది నెరవేరలేదు. ఎకోటూరిజానికి నిధులు కేటాయించి పూర్తిచేయాలి. పర్యాటకుల రద్దీ పెరుగుతుంది. దీంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. చేపల వ్యాపారం కూడా పెరుగుతుంది. ప్రాజెక్టుకు శంకుస్థాపనచేసి గత కొన్నేళ్లుగా నిలిపివేశారు. తిరిగి పనులు ప్రారంభించి పూర్తి చేయాలి.

పాపరావు, మత్స్యకారుడు, వైజాగ్‌కాలనీ

త్వరలో పనులు ప్రారంభిస్తాం

వైజాగ్‌కాలనీలో ఎకోటూరిజం పనులు కాంట్రాక్టర్ చేపట్టకపోవడంతో నిలిచిపోయాయి. మళ్లీ టెండర్లు పిలిచి పనులు పునః ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. నిధుల కొరత లేదు.

శ్రీనివాసరావు, ఎకోటూరిజం శాఖ అధికారి

మిల్లులో మొలకెత్తిన ధాన్యం



మొలకెత్తిన ధాన్యం బస్తాలు

మాడ్గులపల్లి, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మిల్లులో ధాన్యం మొలకెత్తింది. దీంతో సదరు యాజమాన్యం ఆ బస్తాలను పక్కన వేశారు. వివరాల్లోకి వెళితే.. తిప్పర్తి మండలంలోని పజ్జూరు గ్రామంలో ఐకేపీ కేంద్రంనుంచి కొనుగోలు చేసిన మూడు లారీల ధాన్యాన్ని మాడ్గులపల్లి మండలంలోని కొత్తగూడెం గ్రామ శివారులోని శ్రీనివాస్ రైస్ ఇండస్ట్రీస్‌కు మే 28న తీసుకొచ్చారు. మూడు లారీల్లో మొలకలు ఉన్నాయని, కొనుగోలు చేయమని మిల్లు యాజమాన్యం చెప్పడంతో రెండు లారీల్లోని మొలకలు వచ్చిన తొమ్మిది బస్తాల ధాన్యాన్ని పక్కన బెట్టి ఈ నెల 2న దిగుమతి చేసుకున్నారు. మూడో లారీలో సైతం మొలకలు, తాలు ఎక్కువగా ఉన్నాయని దిగుమతి చేసుకోలేమని లారీ డ్రైవర్లకు, ఐకేపీ నిర్వాహకులకు చెప్పారు. మూడో లారీని సైతం దిగుమతి చేసుకోవాలని కోరగా ఈ లారీలో కూడా మొలకలు ఎక్కువగా వచ్చినందున ఐదు బస్తాలను పక్కకు తీసేసి మిగిలిన ధాన్యం బస్తాలను దిగుమతి చేసుకున్నారు. మిగిలిన 14 బస్తాల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని ఐకేపీ నిర్వాహకుడు కోరడంతో మూడు లారీల్లో తాలు, మొలకలు వచ్చిన వాటిని తీసివేసి కొనుగోలు చేశామని, మొలకెత్తిన ధాన్యాన్ని తీసుకోలేమని ఐకేపీ నిర్వాహకుడికి తేల్చి చెప్పారు. దీంతో నిర్వాహకుడు మిగిలిన 14 బస్తాలను తీసుకెళ్తానని తమకు చెప్పాడని, తీసుకెళ్లకుండా గోదాంలోనే ఉంచడంతో ఆ బస్తాలను పక్కన వేశామని, తాము ప్రభుత్వ నిబంధనల ప్రకారమే దిగుమతి చేసుకున్నామని మిల్లు యాజమాన్యం తెలిపింది.

చైన్ స్నాచర్ల అరెస్టు

చౌటుప్పల్ రూరల్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన దొంగలను అరెస్టు చేసినట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు- బాటసింగారం గ్రామం సింగరేణి కాలనీకిచెందిన చింతల ఉపేంద్రమ్మ ఈ నెల 8న ఆటోలో చౌటుప్పల్‌కు వస్తుండగా ఆటో డ్రైవర్ నేనావత్ గోపాల్ 30), రమావత్ రాములు(20) కొయ్యలగూడెం వద్ద ఆమె మెడలోంచి రెండున్నర తులాల బంగారు చైన్‌ను అపహరించి పరారయ్యారు. ఉపేంద్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసిన పోలీసులు శుక్రవారం చౌటుప్పల్ బస్టాండ్ వద్ద నిందితులు రంగారెడ్డి జిల్లా బహిరామల్‌గూడకు చెందిన రమావత్ రాములు, మీర్‌పేటకు చెందిన నేనావత్ గోపాల్‌ను పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మరో నిందితుడు సమరసింహారెడ్డి పరారీలో ఉన్నట్లు తెలిపారు.

పరిహారం చెల్లించి, వైద్యులను సస్పెండ్ చేయాలి

● శిశువు మృతి ఘటనలో తల్లి పరిస్థితి విషమం ● డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమంటూ బంధువుల ఆందోళన



ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడుతున్న నల్లగొండ ఆర్డీవో అశోక్‌రెడ్డి

నల్లగొండ టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): చిన్నారి మృతికి, తల్లి ఆరోగ్య పరిస్థితి విషమించడానికి కారణమైన వైద్యులను సస్పెండ్ చేసి, బాధిత కుటుంబానికి పరిహారం చెల్లించాలని లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. జిల్లాకేంద్ర ఆస్పత్రిలో జరిగిన ఘటనపై శుక్రవారం లంబాడ పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఆస్పత్రి ఎదుట ధర్నా చేపట్టి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడిపల్లి మండలం కేశినేని తండాకు చెందిన జటావత్ ఝాన్సీ మొదటి కాన్పు కోసం ఈ నెల 6 తేదీన ఆసుపత్రులో చేరింది. ఆమెకు ప్రథమ చికిత్సనందిస్తున్న క్రమంలో ఈ నెల 12న పురిటినొప్పులు రావడంతో పరిశీలించిన వైద్యులు స్కానింగ్‌రాసి అనంతరం పరిశీలించగా కడుపులో శిశువు చనిపోయిందని నిర్ధారించారు. చావుబతుకుల నడుమ ఉన్న ఝాన్సీని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా గర్భస్థ శిశువు మృతికి, తల్లి పరిస్థితి విషమానికి డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమన్నారు. బాధిత కుటుంబానికి తగిన నష్టపరిహారం చెల్లించడమే కాకుండా, బాధ్యులైన డాక్టర్లను సస్పెండ్ చేయాలని, బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. విషయం తెలుసుకున్న వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, టూన్ సీఐ రాఘవరావుతోపాటు పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని సముదాయించే ప్రయత్నం చేశారు. ఆర్డీవో అశోక్ రెడ్డి ఆందోళనకారుల వద్దకు వచ్చి ప్రభుత్వపరంగా న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

కింద పడి తాపి మేస్త్రీ మృతి

వలిగొండ, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): కూలీ పనిచేస్తూ తాపి మేస్త్రీకి కింద పడి గురువారం మృతి చెందాడు. ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా అనంతారం గ్రామానికి చెందిన చిన్నపాక బాబు (43)కు, రామన్నపేట మండలం ఎన్నారం గ్రామానికి చెందిన దేశపాక యాదయ్య కుమార్తె రేణుకతో 15 ఏళ్ల క్రితం వివాహమైంది. అప్పటి నుంచి గ్రామంలోనే నివాసం ఉంటూ కూలీ పనులు చేస్తున్నారు. గురువారం బాబు వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో తాపి మేస్త్రీ పనికి వెళ్లాడు. ఈ పనిచేస్తూ అకస్మాత్తుగా కింద పడి మృతి చెందాడు. అతని తల్లి సుగుణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. బాబు మృతదేహాన్ని రామన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు.

పిడుగు పాటుకు పాడి గేదె..



పిడుగుపడి మృతి చెందిన పాడిగేదె

మోత్కూరు, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం రాగిబావి గ్రామంలో శుక్రవారం సాయంత్రం పిడుగు పడి బిళ్ల సోమిరెడ్డికి చెందిన సుమారు రూ.లక్ష విలువైన పాడిగేదె మృతి చెందింది. శుక్రవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. ఆ సమయంలో మేత మేస్తున్న పాడిగేదెపై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందింది. ప్రకృతి వైరీత్యంతో పాడి గేదె మృతి చెందినందున ప్రభుత్వం తగిన నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ

భువనగిరి టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని పహాడినగర్‌కు చెందిన ఎండీ అథహర్‌కు న్యాయస్థానం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్లు పట్టణ ఇన్స్‌పెక్టర్ రమేష్‌కుమార్ తెలిపారు. అతనికోసం పట్టణ పోలీసులు గాలిస్తున్నట్లు, అరెస్ట్ చేసిన వెంటనే కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు. అతని ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

అనంతగిరి, జూన్ 13(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలోని గోండ్రియాల వద్ద గల పాలేరు వాగు నుంచి రాత్రి సమయంలో ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా అనంతగిరి తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పైడిపల్లి అశోక్‌పై కేసు నమోదు చేసినట్లు అనంతగిరి ఎస్ఐ నవీన్ తెలిపారు.

బడికి పంపుదామిలా!



మమ్మి.. నేను ఈ రోజు బడికి పోను. ఎందుకు నానా.. మా ఫ్రెండ్స్ ఎవరూ రారు. మరుసటి రోజు.. అమ్మ బడికి రేపు వెళ్తా.. ఎందుకు నానా.. కడుపు నొస్తుంది.. ఇలా చిన్నారుల కారణాలు పాఠశాలల ఆరంభంలో వింటూనే ఉంటాం. వీటన్నింటికి చెక్ పెట్టి, వారిలో ఆసక్తి పెంచి, బడికి పంపుదామిలా..

- (ఆంధ్రజ్యోతి-సూర్యాపేట (కలెక్టరేట్)

ఇప్పటివరకు ఆటపాటలతో ఆనందంగా గడిపిన చిన్నారులు బడిబాట పట్టారు. ఈ నెల 12వ తేదీ నుంచి ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు పునఃప్రారంభం అయ్యాయి. ప్రారంభ రోజుల్లో బడికి వెళ్లాలంటే మారాం చేయడం వంటి లక్షణాలు ఎక్కువగా ప్రాథమిక తరగతుల విద్యార్థుల్లో కన్పిస్తాయి. ముఖ్యంగా ఒత్తిడి చదువులు, స్కూల్ వాతావరణం, టీచర్ అంటే భయం, ఎక్కువ హోంవర్క్.. ఇవన్నీ పిల్లలు పాఠశాలకు వెళ్లాలంటే మారాం చేసే కారణాలు. వేసవిలో సెలవులను ఆనందంగా గడిపిన చిన్నారులు బడిముఖం చూడాలంటే విముఖత వ్యక్తం చేయడం సహజమే. రెండు నెలలుగా ఉదయం ఆలస్యంగా నిద్ర లేవడం. ఇప్పుడు ఉదయం తొందరగా నిద్ర లేవాలంటే వారికి అయిష్టంగా ఉంటుంది. ఇక భార్యాభర్తలిద్దరు ఉద్యోగులైతే పిల్లలను సిద్ధంచేసి స్కూలుకు పంపడం పెద్ద సమస్యగా ఉంటుంది.

ఇలా తయారు చేయాలి..

పాఠశాలలు ప్రారంభమవుతాయన్న రెండు, మూడు రోజుల నుంచి వారిని మానసికంగా సిద్ధంచేయాలి. బడులు మొదలయ్యాక ఉరుకులు, పరుగులు పెట్టొద్దు. స్కూలు వాతావరణం, మిత్రులు, టీచర్లతో ఎంత చక్కగా ఆటపాటలతో గడుపుతారో పిల్లలు కలలు కనే విధంగా ఊహ కల్పించాలి. పాఠశాలల్లో వివిధ రకాల ఆట వస్తువులు ఉంటాయని తెలపాలి.

- నువ్వంటే ఫలానా టీచర్‌కు ఎంతో ఇష్టం. అక్కడ మీ ఫ్రెండ్స్ మంచి ఆటలాడుతారు. మీ స్కూల్లో మంచి బొమ్మలున్నాయి. ఈతరహాలో సిద్ధం చేయాలి.
- సరికొత్త లంచ్‌బాక్సులు, బ్యాగులు కొత్త వాతావరణాన్ని నింపుతాయి.

- పాఠశాలలు పునఃప్రారంభం
- రెట్టింపు కానున్న తల్లిదండ్రుల బాధ్యత
- పిల్లలతో సరదాగా గడపాల్సిన టీచర్లు
- పాఠశాల ప్రారంభంలో ఆటపాటలతో విద్యనందించాలి

- స్కూళ్లు మొదలయ్యాక నాలుగైదు రోజులు తల్లిదండ్రులు వీలును బట్టి బడికి వెళ్లి టీచర్లను కలవాలి.
- వేగంగా సిలబస్ చెప్పండి... భయం పెట్టండి అని ఒత్తిడి తేవద్దు.

పిల్లలు ఇలా చేస్తుంటారు..

- చిన్నారులు పొద్దున్నే నిద్ర లేచేందుకు, స్కూలుకు వెళ్లడానికి సిద్ధంకాకుండా మారాం చేస్తారు.
- మరీ చిన్న పిల్లలు తల్లి నుంచి దూరం కావడానికి ఇష్టపడరు.
- తలనొప్పి, జ్వరం వచ్చిందని అబద్ధం చెప్తారు.
- కొందరిలో నిజంగానే కడుపులో నొప్పి, భయం, గాబరా ఏదో తెలియని ఆందోళన కనిపిస్తుంది.
- ఎక్కువ శాతం చిన్నారులు స్కూలు మొదలైన మొదటి రోజునే బడికి వెళ్లడానికి ఇష్టపడరు. రెండు, మూడు రోజుల తర్వాత వెళ్లడానికి మారాం చేస్తారు.
- టీచర్లు కొడతారని కొందరు పిల్లలు ఆందోళన చెందుతుంటారు.
- బలవంతంగా పంపించినా మానసిక ఒత్తిడిలో స్కూలు మైదానంలోనో, తరగతి గదిలోనో పడిపోతుంటారు.



టీచర్లు ఏం చేయాలంటే

సెలవుల తర్వాత స్కూళ్లు ప్రారంభమయ్యాయి కాబట్టి మూడు, నాలుగు రోజుల వరకు ఎలాంటి హోంవర్క్ ఇవ్వకూడదు. సెలవుల్లో చిన్నారులు ఏమి చేశారో, ఏయే గ్రామాలకు వెళ్లి అక్కడ ఏం చేశారో పేరు పేరున అడిగి తెలుసుకోవాలి. ఫ్రెండ్స్‌తో ఆటపాటలతో గడిపే వెసులుబాటు కల్పించాలి. టీచర్లు సరదాగా,సంతోషంగా పిల్లల్ని నవ్విస్తూ ఉండాలి. ఇంటికంటే స్కూళ్లో ఎక్కువ సమయం ఉండే విధంగా పిల్లల్లో భావన కల్పించాలి.

ఎందుకలా చేస్తారంటే

చిన్నపిల్లలు స్వేచ్ఛగా ఉండాలని ప్రయత్నిస్తారు. సెలవుల్లో ఇష్టం వచ్చిన ఆటలాడుతూ పొద్దుపోయాక మేల్కొంటూ ఇష్టనుసారంగా తింటుంటారు. బడులు మొదలైతే ఆస్వేచ్ఛ ఉండదనే అభిప్రాయం ఏర్పడి బడికి వెళ్లడానికి మారాం చేస్తారు. పిల్లలైనా, పెద్దలైనా ఒక అలవాటును పూర్తిగా మార్చుకోవడానికి కొత్త విధానానికి అలవాటు పడడానికి కొంత సమయం పడుతుంది.

తల్లిదండ్రుల బాధ్యత రెట్టింపు

జూన్ నెల వచ్చిదంటే విద్యార్థుల తల్లిదండ్రుల బాధలు రెట్టింపవుతాయి. పిల్లలకు ఎన్నో కథలు చెప్పి, కొత్త వస్తువుల్ని, పుస్తకాలను, సరికొత్త లంచ్‌బాక్సులను ఇచ్చి స్కూలు దాక సాగనంపేందుకు బడి దాక వెళ్తే అక్కడ లోపలికి వెళ్లేందుకు ఇష్టపడక ఏడుస్తూ నేలపై పొర్లాడుతూ మళ్లీ తల్లిదండ్రుల వెంట ఇంటికి వచ్చే పిల్లలుంటారు. మరికొందరు పిల్లలైతే ఏకంగా బడి సమయంలో తప్పించుకు తిరుగుతుంటారు. దీంతో పిల్లలను బడికి పంపడం తల్లిదండ్రులకు కత్తిమీద సాములా తయారవుతుంది.

రైతులకు సిబిల్ గుబులు

(5వ పేజీ తరువాయి)

రెన్యూవల్ నిలిచిపోయింది. గత ఏడాది వరకు ఏటా రుణాలు చెల్లించిన రైతులు సైతం రుణమాఫీ జమయ్యాక బ్యాలెన్స్ ఉంటే చెల్లిద్దామనే ఆలోచనతో వేచి ఉండడంతో వారందరి సిబిల్ స్కోర్ పడిపోయింది. దీంతో పెద్దసంఖ్యలో చిన్న, సన్నకారు రైతులు పంటరుణాలు పొందడానికి అనర్హులుగా తేలారు. బంగారం తాకట్టు పెట్టి తీసుకునే పంట రుణాలకు సైతం సిబిల్ స్కోర్ పరిగణనలోకి తీసుకుంటుండడంతో రైతు ల్లో కలవరం మొదలైంది. పంటరుణాలకు బ్యాం కర్లు సిబిల్ స్కోర్ పరిశీలించడం సరికాదని, ఈ నిబంధనను సడలించాల్సిందేనని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వాలు రుణమాఫీ పథకాన్ని ఏకసమయంలో కాకుండా విడతల వారీగా చేస్తుండడంతో రైతులు రుణాల చెల్లింపుల్లో జాప్యం చేశారని, ప్రభుత్వాలు చేసిన జాప్యంతో రైతులు పరపతి కోల్పోవాల్సి వచ్చింద న్న విషయాన్ని బ్యాంకర్లు, ప్రభుత్వం గుర్తించి రుణాల విషయంలో సిబిల్ స్కోర్ నిబంధన తీసివేయాలని కోరుతున్నారు.

సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలి



రైతులకు పంట రుణాలకు సైతం సిబిల్ స్కోర్ ఉంటేనే రుణాలు ఇస్తున్నారు. ఇప్పటివరకు పట్టాదారు పాస్‌బుక్ తనఖాపెట్టుకుని పంటరుణాలు ఇచ్చేవారు. రైతులకు రుణమాఫీ పథకం వచ్చాక పదేళ్లలో, ఈ పర్యాయం సైతం రుణమాఫీ లబ్ధిదారులకు ఒకేసారి కాకుండా విడతలవారీగా మాఫీ చేశారు. దీంతో రైతులు డిఫాల్టర్ జాబితాలో చేరి సిబిల్ స్కోర్ పడిపోయింది. ప్రభుత్వ జాప్యానికి రైతును బలిచేస్తున్నారు. పంటరుణాలకు సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేసి ఎప్పట్లాగే పాస్‌పుస్తకాల తనఖాతో రుణాలు ఇవ్వాలి.

-పల్లె మల్లారెడ్డి, రైతు, సంస్థాన్‌నారాయణపురం

రైతులకు రుణమాఫీ అయ్యేదెప్పుడో?



చందంపేట యూనియన్ బ్యాంక్

● రుణమాఫీకాక, కొత్తరుణంరాక రైతుల ఎదురుచూపులు

పట్టించుకోండి

చందంపేట, జూన్ 13(ఆంధ్రజ్యోతి): గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రూ.2లక్షల వరకు ఒకేసారి వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా నేటివరకు రుణమాఫీ నిధులు రైతుల ఖాతాల్లో జమ కాని సంఖ్య మండలంలో భారీగానే ఉంది. మండలంలో దాదాపు వెయ్యి మందికి పైచిలుకు రైతులు పంట రుణాలు తీసుకున్నారు. వారిలో దాదాపు 40 శాతం మందికి కూడా లక్ష లోపు రుణాలు కూడ మాఫీ కాకపోవడం గమనార్హం. కొందరికి 2లక్షలలోపు ఉన్న రైతుల ఖాతాల్లో నిధులు జమకాకపోగా రూ.2లక్షలకు పైగా ఉన్న రుణాలకుపై అమౌంట్ చెల్లిస్తే రూ.2లక్షల మాఫీ అవుతుందని బ్యాంక్ ఉద్యోగులు, అధికారులు చెప్పడంతో రైతులు ప్రైవేట్ అప్పులు తెచ్చి చెల్లించారు. అటు రూ.2లక్షలు మాఫీకాకపోగా ప్రైవేట్ వ్యక్తుల వద్ద తెచ్చిన అప్పులతో రైతులు ఇబ్బందులుపడుతున్నారు. లక్షలోపు ఉన్న రైతులకు కూడ రుణమాఫీ జాబితాలో పేరు ఉండి నిధులు జమకాకపోవడంతో అటు కొత్త రుణాలురాక పాత రుణాలు మాఫీకాక రైతులు బ్యాంకర్ల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులైన రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై బ్యాంకర్లను సంప్రదించగా రూ.2లక్షలకుపైన రుణాలపైగాని, రుణమాఫీ జాబితాలో పేరు ఉండి నిధులు జమకాని రైతులపై ప్రభుత్వం తమకు ఎలాం టి ఉత్తర్వులు ఇవ్వలేదని దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేమని చెబుతున్నారు.

రూ.2లక్షల రుణమాఫీ చేయాలి



గత రెండు సంవత్సరాల క్రితం బ్యాంక్‌లో లక్ష 50వేల రుణం తీసుకోగా అది నేటికి రూ.2లక్షల 50వేలు కావడంతో అధికారులు పై మొత్తం చెల్లించాలని సూచించారు. రూ.50వేల ప్రైవేట్ అప్పులు చేసి కట్టాను. నేటి వరకు నాకు రుణమాఫీ రాలేదు. ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ చేయాలి.

-జబ్బు పర్వతాలు, చందంపేట

అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య

భువనగిరి టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య అందుబాటులో ఉన్నట్లు సీడీపీవో శైలజ తెలిపారు. శుక్రవారం భువనగిరిలో నిర్వహించిన అమ్మమాట అంగన్‌వాడీ బాటలో ఆమె మాట్లాడారు. 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టికాహారం పూర్వ ప్రాథమిక విద్య లభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశానికి 19న క్రీడా పోటీలు

మోటకొండూరు, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): స్పోర్ట్స్ స్కూల్‌లో నాలుగో తరగతి ప్రవేశాల కోసం ఈనెల 16 నుంచి 19 వరకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈనెల 19వ తేదిన మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 30 మీటర్ల ఫయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్నింగ్, షటిల్ రన్, మెడిసాన్ బాల్ పుట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో రఘురంరెడ్డి తెలిపారు.

ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య

● కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఉపాధ్యాయుడు



మోత్కూరు జడ్పీహెచ్ఎస్‌లో కుమారుడిని చేర్పించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వెంకన్న

మోత్కూరు, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మోత్కూరు పట్టణానికి చెందిన దాసరి వెంకన్న దేవరుప్పుల మండలం ధారావత్ తండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఈ నెల 12న పాఠశాలలు పునఃప్రారంభం కాగా ఐదో తరగతి పూర్తి చేసిన అతని కుమారుడు రాహుల్‌ను శుక్రవారం మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉంటారని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు సంపూర్ణ మనోవికాసానికి దోహదపడే, నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. అందుకే తన కుమారున్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించానన్నారు. ఉపాధ్యాయుని కుమారునికి హెచ్ఎం తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి అడ్మిషన్ ఇచ్చి అభినందించారు.

చివరికి నీరు చేరేనా?



చెట్లతో నిండిన కాల్వ

● ఆయకట్టు చివరి కాల్వల్లో పిచ్చి మొక్కలతో నిండిన వైనం

దామరచర్ల, జూన్ 13(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో ఒకప్పుడు నీటితో కళకళలాడిన దామరచర్ల మండలంలో నేడు పూర్తిస్థాయిలో నీరందని పరిస్థితి నెలకొంది. అందుకు ప్రధాన కారణం ఎగువ భాగంలో సాగు విస్తీర్ణం అనధికారికంగా గణనీయంగా పెరిగింది. దీనికితోడు కాల్వల్లో పిచ్చిమొక్కలు నిండిపోయాయి. కాల్వకు ఏర్పాటు చేసిన షట్టర్లకు మరమ్మతులు ఉండడంతో సీజన్‌లో సాగునీరు పూర్తి స్థాయిలో చివరి పంటలకు అందడం లేదు. వజీరాబాద్ మేజర్ కాల్వ పరిధిలో దామచర్ల మండలంలో మేజర్, మైనర్, సబ్ మైనర్ కాల్వలు మొ త్తం 95కి.మీ మేరా విస్తరించి ఉన్నాయి. ఇటీవల ఉపాధిహామి పనుల్లో భాగంగా కొన్ని చోట్ల పిచ్చి మొక్కలు తొలగించారు. అయి నప్పటికీ ఇంకా పలు చోట్ల మొక్కలతో నిండిపోయాయి. ప్రస్తు తం సాగుపనులు చేపట్టేందుకు రైతులు సన్నద్ధమవుతున్న నేపధ్యంలో కాల్వల్లో పూర్తిస్థాయిలో మొక్కలను తొలగించలేదు. అదేవిధంగా పలు చోట్ల కాల్వలపై నీటి నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన షట్టర్లు మరమ్మతులకు గురయ్యాయి. అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

షట్టర్ల మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం

కాల్వల్లో ఉపాది హామీ పనుల ద్వారా పిచ్చిమొక్కలను తొలగించే పనులు జరుగుతున్నాయి. మరమ్మతులకు గురైన షట్టర్లకు మరమ్మతులు నిర్వహించేందుకు ఉన్నతాధికారులకు తెలియజేశాం. త్వరలో మరమ్మతుల నిర్వహణ చేపడతాం.

- మాలునాయక్ (నీటిపారుదలశాఖ ఏఈ)

ఆండాళ్ అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం



లక్ష్మీఅమ్మవారికి ఊంజల్ సేవోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామివారి సన్నిధిలో శుక్రవారం స్వామివారికి స్వర్ణ పుష్పార్చన, అవ మ్మ వా రి కి ఊంజల్ సేవోత్సవం వైభవంగా నిర్వహించారు. సుదర్శన హోమం, నిత్యకల్యాణం సంప్రదాయరీతిలో కొనసాగాయి. సాయంత్రం ప్రధానాలయంలో కొలువుదీరిన ఆండాళ్ అమ్మవారికి పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించి సేవలో తీర్చిదిద్దారు. అమ్మవారి సేవను ఆలయ తిరువీధుల్లో ఊరేగించిన అర్చకులు ప్రాకార మండపంలోని అద్దాల మండపం ఊయలలో అధిష్ఠింపజేశారు. అర్చకుల వేదమంత్ర పఠనాలు, ఆస్థాన విద్వాంసులచే మంగళవాయిద్యాలు, మహిళా భక్తుల మంగళ నిరాజనాల మధ్య ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా సాగింది. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. అనుబంధ శివాలయంలో పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి వారికి నిత్య పూజలు, యాగశాలలో చండీహోమం శైవాగమ పద్ధతిలో చేపట్టారు.

కమనీయం లక్ష్మీనరసింహుడి కల్యాణం



గరుడ వాహనంపై స్వామిని ఊరేగిస్తున్న అర్చకులు

మఠంపల్లి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మట్టపల్లి లక్ష్మీ నృసింహుని క్షేత్రంలో శుక్రవారం శ్రీరాజలక్ష్మి, చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహుని నిత్యకల్యాణాన్ని వేదపండితులు కమణీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీస్వామివారికి రాజలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత భక్తవత్సలుడికి నిజాభిషేకం, నిత్యార్చనలు చేశారు. ఆలయ సంప్రదాయ ప్రకారం ఆర్జిత కైంకర్యాలు జరిగాయి. మంగాల్యధారణ, యజ్ఞోపవీత ధారణ అనంతరం దివ్యమూర్తులకు గరుడోత్సవం జరిగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా మహిళకు కొవిడ్

● ఖమ్మం జిల్లా ఆసుపత్రి ఐసోలేషన్ వార్డులో చికిత్స

ఖమ్మం కలెక్టరేట్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : మూడేళ్ల తర్వాత ఖమ్మంలో కొవిడ్ కేసు నమోదైంది. మధ్య మధ్యలో పలువురిలో లక్షణాలున్నాయంటూ వార్తలొచ్చినా ఎక్కడా నిర్ధారణ కాలేదు. కానీ ఆపరేషన్ కోసం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వచ్చిన సూర్యాపేట జిల్లాకు చెందిన 65ఏళ్ల మహిళకు కరోనా నిర్ధారణ కావడంతో అధికారులు, సిబ్బంది హైరానా పడుతున్నారు. ఆపరేషన్ కోసమంటూ సదరు మహిళ ఆస్పత్రిలో చేరగా.. ఆపరేషన్‌కు ముందు చేసే పరీక్షల్లో భాగంగా కొవిడ్ నిర్ధారణ పరీక్ష చేయగా ఆమెకు పాజిటివ్ వచ్చింది. దీంతో ఆమెను ఖమ్మం జిల్లా జనరల్ ఆస్పత్రిలోని ఐసోలేషన్ వార్డుకు తరలించారు. అయితే ఆమెకు తీవ్రమైన కరోనా లక్షణాలేవీ లేవని, ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు చెబుతున్నారు. కానీ ప్రజలు విధిగా మాస్కులు ధరించాలని, జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. ఏదేమైనా మూడేళ్ల తర్వాత మళ్లీ కరోనా కేసు నమోదవ్వడంతో జిల్లా వాసులు ఆందోళన చెందుతున్నారు.

విద్యుత్ శాఖ ఉద్యోగుల కబడ్డీ విజేత నల్లగొండ



విజేత: నల్లగొండ కబడ్డీ జట్టు

● ముగిసిన ట్రాన్స్‌కో అండ్ డిస్కమ్‌ల ఇంటర్ సర్కిల్ క్రీడా పోటీలు

వరంగల్ స్పోర్ట్స్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ట్రాన్స్‌కో అండ్ డిస్కమ్‌ల ఇంటర్ సర్కిల్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఆతిథ్య వరంగల్ జిల్లా జట్టు మహబూబ్‌నగర్ జిల్లా జట్టుపై విజయకేతనం ఎగరవేయగా, కబడ్డీలో నల్లగొండ జట్టు విజయం సాధించింది. స్పోర్ట్స్ కౌన్సిల్ వరంగల్ ఆధ్వర్యంలో హనుమకొండ జేఎన్ఎస్‌లో నిర్వహిస్తున్న ట్రాన్స్‌కో అండ్ డిస్కమ్‌ల విద్యుత్ ఉద్యోగుల ఇంటర్ సర్కిల్ బాల్ బ్యాడ్మింటన్, కబడ్డీ పోటీలు శుక్రవారం ముగిశాయి. రెండురోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారులు మధ్య హోరాహోరీగా జరిగిన బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో ఆతిథ్య వరంగల్ జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలువగా, మహబూబ్‌నగర్ ద్వితీయ స్థానం, నల్లగొండ తృతీయ స్థానాల్లో విజయం సాధించాయి. అదే విధంగా కబడ్డీలో నల్లగొండ ప్రథమ స్థానం, వరంగల్ ద్వితీయ స్థానం, నిజామాబాద్ జిల్లా జట్టు తృతీయ స్థానాల్లో విజయకేతనం ఎగర వేశాయి. కాగా, జేఎన్ఎస్‌లోని కబడ్డీ కోర్టులో ఏర్పాటు చేసిన విద్యుత్ శాఖ ఉద్యోగుల క్రీడా పోటీల ముగింపు వేడుకలకు ఎన్పీడీసీఎల్ ఇన్‌చార్జి డైరెక్టర్ అశోక్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ముందుగా విజేతలుగా నిలిచిన జట్లకు ట్రోఫీలను, బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించుకున్నామన్నారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకున్నప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని హితవు పలికారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి చేరుకోవాలని అశోక్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడ ఇంటర్ సర్కిల్ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జట్లు సెప్టెంబరు 1నుంచి 3వరకు యాదగిరిగుట్టలో నిర్వహించనున్న ఆల్ ఇండియా విద్యుత్ ఉద్యోగుల క్రీడాపోటీల్లో పాల్గొంటారని అశోక్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డైరెక్టర్ మధుసూదన్, విద్యుత్ అధికారులు విజయేందర్‌రెడ్డి, మధుసూదన్‌రావు, ఎన్.జగన్నాథన్, సాంబరెడ్డి, మల్లికార్జున్, సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న బస్ కండక్టర్



ప్రయాణికురాలికి బ్యాగు అందజేస్తున్న కండక్టర్ జంగయ్య

నార్కట్‌పల్లి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): బస్సులో ప్రయాణీకురాలు మర్చిపోయిన బ్యాగును ఆమెకు అందజేసి ఓ కండక్టర్ తన నిజాయితీని చాటుకున్నాడు. నల్లగొండ డిపోకు చెందిన టీఎస్29టీఏ-3522 నెంబరు గల ఆర్డీనరి బస్సు నల్లగొండ నుంచి భువనగిరికి వెళుతోంది. కాగా ఇదే బస్సులో ఎల్లారెడ్డిగూడెం నుంచి చిట్యాలకు వెళ్లేందుకు ఓ ప్రయాణికురాలు బస్సు ఎక్కింది. చిట్యాలకు వచ్చిన తర్వాత ఏమరుపాటులో బ్యాగును తీసుకోకుండానే బస్సు దిగారు. ఈ లోగానే బస్టాండ్ నుంచి బస్సు వెళ్లిపోయింది. స్టేషన్‌లో ఉన్న కార్గో సిబ్బంది పొలిమెర దశరథకు బాధిత ప్రయాణికురాలు బ్యాగు మర్చిపోయిన సంగతి చెప్పి బస్సు టికెట్ వివరాలు చెప్పింది. వెంటనే సదరు బస్సు కండక్టర్ జంగయ్యకు దశరథ ఫోన్ చేయగా బ్యాగును భద్రపర్చారు. వెంటనే రామన్నపేటకు చేరుకున్న సదరు ప్రయాణికురాలికి బ్యాగును అందజేసి జంగయ్య తన నిజాయితీని చాటుకున్నాడు.

సామూహిక అక్షరాభ్యాసం



తుంగతుర్తి, జూన్ 13, (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సామూహిక అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చిన్నారులతో అక్షరాలు దిద్దించారు. అనంతరం తల్లిదండ్రులకు బడి ప్రాముఖ్యతను వివరించారు.

ఎస్సీ బాలుర వసతి గృహంలో ప్రవేశానికి దరఖాస్తులు

కేతేపల్లి, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం ఎస్సీ బాలుర వసతి గృహంలో సీటు కోస విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని వసతి గృహ సంక్షేమాధికారి బీమన బోయిన అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. హాస్టల్‌లో 72 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆసక్తి గల ఎస్సీ బాలురు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసే విద్యా ర్థులు తమ ఆధార్, రేషన్‌కార్డు, బోనఫైడ్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, 4పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు

రైతు భరోసాకు దరఖాస్తులు

చండూరు రూరల్, జూన్13(ఆంధ్రజ్యోతి) : కొత్తగా 2025 సంవత్సరంలో పట్టాలు పొందిన రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏవో చంద్రిక శుక్ర వారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ పత్రాలు సంబంధిత ఏఈవోలకు ఈ నెల 20 దరఖాస్తు చేసుకోవా లని సూచించారు. గతంలో దరఖాస్తు చేసుకున్న తిరిగి చేసుకోవాల్సిన అవసరం లేదని పేరొన్నారు.

సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

● శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

చిట్యాల రూరల్, జూన్ 13: సీఎం రిలీఫ్‌ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్లకు చెందిన ఎండీ జహంగీర్‌కు రూ.60వేలు, పంతంగి నిర్మలకు రూ. 36,500లు, సుంకరి చొక్కయ్యకు రూ.12వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం ఆయన అందజేసి మాట్లాడారు. చేశారు. ఎల్వోసీ సీఎంఆర్‌ఎఫ్‌లు పేదలకు వరమని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోనేటి యాదగిరి, చెరుకు సైదులు, పోలగోని స్వామి, పి. జనార్దన్, జన్నపాల శ్రీను, పాకాల దినేష్, కురుపటి లింగయ్య, మర్రి రమేష్, అనంతుల శంకర్, జన్నపాల రాము తదితరులు పాల్గొన్నారు.

● శాలిగౌరారం: మండలంలోని రామగిరి గ్రామానికి చెందిన నిమ్మల యాదయ్య కుమా రుడు మల్లయ్యకు సీఎం సహాయ నిధి నుంచి రూ.60వేలు మంజూరయ్యాయి.సంబంధిత చెక్కును మల్లయ్యకు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మొగుళ్ల శ్రీనివాస్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో లోడంగి సైదులు, లోడంగి మహేష్, నిమ్మల వీరస్వామి, చిర్రబోయిన పరమేష్, వేముల నాగరాజు పాల్గొన్నారు.

పేదల కళ్లలో సంతోషాన్ని చూడడమే ప్రభుత్వ లక్ష్యం



కల్వకుంట్లలో ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి

మునుగోడు రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): సొంతిటి కలను నెరవేర్చి పేదల కళ్లల్లో సంతోషాన్ని చూడడమే ప్రభుత్వ లక్ష్యమని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీని వాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మును గోడు మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలు పొందిన లబ్ధిదారులకు ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేయ డానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేస్తున్నారని, అభివృద్ధిలో నియోజకవర్గంలోని ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రజా ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి విజయభాస్కర్ , ఎంపీవో స్వరూప రాణి , హౌసింగ్ ఏఈ అనిల్‌కుమార్ , పంచాయతీ కార్యదర్శి మమత, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద లింగయ్యయాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్ పగిళ్ల బిక్షమయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు రవి, యాదయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● డీఆర్‌డీవోపీడీ శేఖర్ రెడ్డి

నాంపల్లి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి):ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని డీఆర్‌డీవో పీడీ శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్ర వారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో నూతనంగా ఎన్నుకోబడ్డ గ్రామ పదాధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి నెలా గ్రామాల్లో మహిళా సంఘాల సమావేశం శ్రీనిధి రికవరీ సంఘాల పుస్తకాల నిర్వహణపై ఆయన మాట్లాడారు. శ్రీనిధి రికవరీలు వెలుగు సిబ్బందికి సహకరించి పూర్తిస్థాయిలో రిక వరీ అయ్యేవిధంగా కృషి చేయాలని తెలిపారు. పండ్ల తోటల సాగుకు సబ్సిడీ లభిస్తున్నం దున రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డీపీఎం అరుణ్ కుమార్, ఎంపీడీవో రామకృష్ణశర్మ, వెలుగు ఏపీఎం వినోద్, ఏపీవో వెంకటేశ్వర్లు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను విస్తరించాలి

చిట్యాల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తరిం చాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. . క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్‌గౌడ్ అధ్య క్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా ప్రతినిధులు తీగల మోహన్‌రావు, గోలి అమరేందర్‌రెడ్డి, రేపాల మదన్మోహన్, రేగులగడ్డ నర్సింహ, కొల్లోజు శ్రీకాంత్, పాటి మాధ వరెడ్డి, పందిరి రమేశ్, వాసా విద్యాసాగర్, వాసా రామ్మోహన్, బుస్స శ్రీనివాస్, వనమా వెంకటేశ్వర్లు, రంగా వెంకటేశ్వర్లు, ఏళ్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్' ను విజయవంతం చేయాలి

చిట్యాల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): రజకుల సమస్యల పరిష్కారం కోరుతూ రజక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చెర్కు పెద్దులు కోరారు. శుక్రవారం చిట్యాలలో చలో హైదరాబాద్ కార్యక్రమ కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఐతరాజు యాదయ్య, మండల నాయకులు అక్కెనపల్లి నాగయ్య, అర్జున్, నలపరాజు శేఖర్, రాములు, వెంకటయ్య, సత్తయ్యలు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలి



మిషన్ భగీరథ ఎస్ఈ నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న పల్లా దేవేందర్‌రెడ్డి

నల్లగొండ రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిషన్ భగీరథ కాంట్రాక్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్లగొండ మిషన్ భగీరథ ఎస్ఈ నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. 2024లో పెంచాల్సిన వేతనాలు నేటికీ పెంచకుండా, కాంట్రాక్టర్లు కాలయాపన చేస్తున్నారని అన్నా రు. నిత్యావసర సరుకుల ధరలు రోజు రోజుకు పెరుగుతున్నా, వేతనాలు మాత్రం పెర గటం లేదన్నారు. సమస్యలు పరిష్కరించనట్లయితే మిషన్ భగీరథ కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చెపడుతామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో కేఎస్ రెడ్డి, జానీ, సైదులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం రేపు

నల్లగొండ రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) నర్రా రాఘవరెడ్డి స్మారక ప్రజా వైద్యశాల, ఎంవీఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 15న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి పుచ్చకాయల నర్సిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు నుంచి వైద్య శిబిరం నిర్వహించి షుగర్, బీపీ, ఫిట్స్, పక్షవాతం రోగులకు వైద్య పరీక్షలు చేసి, నెలకు సరిపడా మందులను ఉచితంగా అందజేస్తామన్నారు. ప్రస్తుతం వాడుతున్న మందులు, డాక్టర్ రాసిన స్లిప్పులు, పరీక్ష రిపో ర్టులు రోగులు తీసుకురావాలన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ గోపాలం శ్రీమన్నారా యణ పాల్గొంటారని, పూర్తి వివరాలకు సెల్ నెం.9490098311 సంప్రదించాలన్నారు.

విద్యతోనే జీవితాల్లో వెలుగు

● పలు మండలాల్లో బడి బాట ర్యాలీలు
● పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరభ్యాసాలు

మర్రిగూడ, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): విద్య అందరి జీవితాల్లో వెలుగు నింపుతుందని ఎంఈవో బిట్టు శ్రీనివాస్ అన్నారు. బడిబాట, పాఠ శాలలు పునఃప్రారంభంలో భాగంగా గురువారం మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాల, రాంరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశా లలో బడిలో చేరిన విద్యార్థులకు సామూహిక అక్ష రాభ్యాస నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వి నియోగం చేసుకోవాలన్నారు. అలాగే శివన్నగూడ గ్రామంలో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని గ్రామంలో చిన్నా రులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠ శాలల అంజయ్య, వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తిప్పర్తి :జంగారెడ్డిగూడెంలో ర్యాలీలో పాల్గొన్న సీడీపీవో, అంగన్‌వాడీ కార్యకర్తలు

● నాంపల్లి : మండలంలోని దామెర ప్రాథ మికోన్నత పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభు త్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉంటారని, ప్రభుత్వం పాఠశాలలో చదివే విద్యా ర్థులకు నోట్‌బుక్స్ పాఠ్యపుస్తకాలను ప్రభుత్వమే అందిస్తుందన్నారు.కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ దామెర యాదగిరి, ఉపాధ్యాయులు యా దయ్య, వెంకటరమణ, ఇమామ్, శ్రీహరి, మహేష్, ఉజ్వల, శ్రవణ్, శిరీష, రవి, సాజిదా బేగం గ్రామ స్తులు దామెర యాదగిరి, మండల గణేష్, నర సింహ చారి, పాల్గొన్నారు.

● కనగల్ : మండలంలోని కురంపల్లి గ్రా మంలో అమ్మమాట అంగ న్ వా డి బా టలో భాగంగా ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం అంగన్ వాడీ కేంద్రంలో నూత నంగా వచ్చిన చిన్నారులకు అక్షరబ్యాసం చేయించారు. ఆయా కార్యక్రమాల్లో అంగ న్‌వాడీ సూపర్‌వైజర్ మంజుల కార్యదర్శి శిరీష, అంగన్‌వాడీ టీచర్ సుజాత తదితరులున్నారు.

●తిప్పర్తి : మండలంలోనిజంగారెడ్డి గూడెంలో నిర్వహించిన అమ్మమాట - అంగన్‌వాడీ బాట లో భాగంగా గ్రామంలోని మహిళా సంఘాలు, విద్యా ర్థుల తల్లిదండ్రులు, ఆశాలతో కలిసి అవగాహన ర్యాలీ తీశారు. ఈ నెల 17వ వరకు ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు సీడీపీవో హరిత తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త బొడ్డుపల్లి జానమ్మ, ఆశా నిర్మల పాల్గొన్నారు.

● చిట్యాలరూరల్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టి కాహారాన్ని అందిస్తారని ఈఏడాది నుండి రుచికర మైన కోడిగుడ్డుతో చేసి బిర్యానీని అందిస్తున్నారని చిట్యాల మార్కెట్ చైర్‌పర్సన్ నర్రా వినోదమోహ న్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లిలో చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని, వట్టిమర్తిలో ప్రదర్శ నను నిర్వహించారు. వట్టిమర్తిలో జరిగిన కార్యక్ర మంలో పాల్గొన్న చైర్‌పర్సన్ మాట్లాడుతూ చిన్నా రులకుఅంగన్‌వాడీ కేంద్రాల్లో ఆట-పాటలతో కూడినవిద్యనందిస్తారన్నారు.సూపర్‌వైజర్ సునీత, పంచాయతీ కార్యదర్శి వి. పరమేష్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం జానకి పాల్గొన్నారు.



నాంపల్లిలో సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులు, ఉపాధ్యాయులు

పాఠశాలపై తగ్గని మమకారం

చిట్యాలరూరల్ : మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన తాటి చంద్రమౌళి 2018 సంవత్సరంలో స్వగ్రామంలో ఉద్యోగ విర మణ చేశారు. అయినా ప్రభుత్వ పాఠశా లపై ఉన్న మమకారం ఏమాత్రం తగ్గలేదు. స్వచ్ఛందంగా నిత్యం పాఠశాల ఉపాధ్యా యులు, గ్రామస్తులతో కలిసి బడిబాట కార్యక్రమంలో పాల్గొంటున్నారు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని గ్రామంలో ప్రచారం చేస్తున్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యాబోధన ఉంటుందని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధను కూడా తీసుకుంటారని బడిబాటలో తల్లిదం డ్రులకు వివరిస్తూ విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తన వంతుగా ప్రచారం చేస్తూ కృషి చేస్తున్నారు. చంద్రమౌళి ఉత్సాహాన్ని చూసిన ఉపాధ్యాయులు, గ్రామస్తులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు.



బడిబాటలో పాల్గొన్న చంద్రమౌళి

కేతేపల్లిలో కురిసిన వర్షం.. చల్లబడిన వాతావరణం



కేతేపల్లిలో కురుస్తున్న వర్షం

కేతేపల్లి, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్ర వారం సాయంత్రం భారీ వర్షం కురి సింది. సాయంత్రం 5గంటల ప్రాంతంలో ఉరుములు, మెరుపులతో కూడిన ప్రారంభమైన వర్షం రాత్రి వరకు అడపాదడపా కురుస్తూనే ఉంది. శుక్రవారం ఉదయం నుంచి తీవ్రమైన ఉక్కపోత, వేడి వాతావ రణం ఉండగా సాయంత్రం కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడి ప్రజలు సేదదీరారు. రోహిణి కార్తె చివర్లో కురిసిన వర్షానికి మండలం లోని వివిధ గ్రామాల్లో రైతులు నాటిన పత్తి విత్త నాలు మొలకెత్తి వర్షం చినుకు కొరకు వారం రోజు లుగా ఎదురు చూస్తున్నాయి. గత వారం రోజు లుగా వరుణుడు ముఖం చాటేయడంతో అవి వాడిపోతున్నాయి. ఆ తర్వాత కొంత మంది రైతులు వర్షాలు కురవకపోతాయా అంటూ దుక్కి లోనే పత్తి విత్తనాలు నాటారు. ఈ క్రమంలో శుక్ర వారం కురిసిన వర్షం ఎండుతున్న పత్తి మొలక లకు జీవం పోసినట్టైంది. దుక్కిలో నాటిన పత్తి విత్తనాలు మొలిచేందుకు ఈ వర్షం దోహదపడు తుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చెర్వుగట్టు దుకాణాల అద్దె వేలం .. పంచాయతీకి రూ.52.32 లక్షల ఆదాయం

నార్కట్‌పల్లి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): చెర్వుగట్టు గ్రామ పంచాయతీ పరిధిలోని దుకాణాలను అద్దె ఇచ్చేందుకు శుక్రవారం వేలం వేశారు. పంచాయతీ పరిధిలోని మొత్తం 21 దుకాణాలు(షట్టర్లు)ఉన్నాయి. ఏడాది కాలపరిమితికి మొత్తం 21 గాను 12దుకాణాలకు సంబంధించి బహిరంగ వేలం వేశారు. వేలంలో రూ.52.32 లక్షల ఆదాయం వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి గీతాంజలి తెలిపారు. పాట పాడిన వారు వేలం డబ్బులను చెల్లించేందుకు సోమవారం వరకు గడువు ఇచ్చినట్లు చెప్పారు. ఇంకా 8 దుకాణాలకు సంబంధించి సరైనా ధర రానందున వేలం వాయిదా వేశామని తెలిపారు. ఎంపీవో సుధాకర్ పాల్గొన్నారు.

క్షయ వ్యాధి స్క్రీనింగ్ పరీక్షలు పెంచాలి

● స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్

నల్లగొండ టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : క్షయ వ్యాధి స్క్రీనింగ్ పరీక్షలు పెంచాలని స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. కలెక్టరేట్ సమా వేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన 2025-26 జిల్లా టీబీ ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025-26 నాటికి జిల్లాలో టీబీ లేకుండా చూడాలన్నారు. ఇందులో భాగంగా టీబీ పరీక్షలను వేగవంతం చేయడం, గుర్తించి న వారికి సరైన విధంగా చికిత్స అందించడం, గుర్తించిన ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాల్లో సైతం ఎలాంటి ఇబ్బం దులు లేకుండా టీబీ పరీక్షలు నిర్వహించాల న్నారు. జిల్లాలో క్షయ వ్యాధిని నియంత్రించ డంలో స్వచ్ఛంద సంస్థలు పూర్తిగా సహకరిం చాలని కోరారు. టీబి నియంత్రణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం టీబీ సోకిన వారికి నెలకు రూ. 1000 చొప్పున ఇస్తుందని, దీనిని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. అంతకు ముందు జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 10 మిలియన్ల మంది క్షయ వ్యాధికి గురవుతున్నారని, భారత దేశంలో 27నుంచి 29 లక్షలు, తెలంగాణలో 60 నుండి 70 వేల మంది, జిల్లాలో మూడు వేల మంది నమోదవుతుండగా ఈ సంవత్సరం ఇది 2,200 కు తగ్గిందని తెలిపారు. డిసెంబర్ 2025 నాటికి పూర్తిగా టీబీని నిర్మూలించే దిశగా కృషి చేయడం జరుగుతున్నదన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ ఓ వేణు గోపాల్ రెడ్డి, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, ఇంచార్జి జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరావు, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి బ్లేస్సీ ఎస్తర్ తదిత రులు హాజరయ్యారు.

భిక్షమయ్యకు అంతిమ వీడ్కోలు

శాలిగౌరారం, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండ లంలోని తక్కళ్లపహాడ్ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు వజ్జె భిక్షమయ్య అంత్యక్రి యలు గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. నల్ల గొండలో నేత్రదానం చేసిన తరువాత భిక్షమయ్య భౌతికకాయాన్ని తక్కళ్లపహాడ్ గ్రామానికి తీసుకొ చ్చారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, భిక్షమయ్య భౌతిక కాయానికి నివా ళులు అర్పించారు.

పరామర్శ

నార్కట్‌పల్లి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలం లోని అమ్మనబోలు గ్రామ మాజీ సర్పంచ్ పైళ్ల మధుసూదన్‌రెడ్డి తల్లి లక్ష్మమ్మ శుక్రవారం మృతి చెందారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మధుసూదన్‌రెడ్డి పరా టమర్శించారు. ఆయన వెంట గ్రామ మాజీ సర్పంచ్ కావటి యాదయ్య,ఉన్నారు.

దరఖాస్తులు

శాలిగౌరారం, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండ లంలోని వల్లాల మోడల్ స్కూల్‌లో 6వతరగతి కి ప్రవేశానికి పరీక్ష రాయని(ఆఫ్‌లైన్) విద్యార్థులకు ఈ నెల 16న అడ్మిషన్లు తీసుకుంటామని స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్ శుక్రవారం ఒక ప్రక టనలో తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలని కోరారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



నల్లగొండ మండలం చెన్నారంలో దరఖాస్తు స్వీకరిస్తున్న ఆర్డీవో అశోక్‌రెడ్డి

నల్లగొండ రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : రైతుల భ సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని నల్ల గొండ ఆర్డీవె అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఖుదవానిపూర్, జి.చెన్నారం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. జి. చెన్నారం గ్రామంలోని నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆర్డీవె అశోక్‌రెడ్డి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. ఈ సదస్సుల్లో తీసుకున్న ధరఖాస్తులను ఈ నెల 20వ తేదీ తర్వాత ప్రభుత్వ మార్గదర్శ కాల ప్రకారం పరిష్కరిస్తామన్నారు. గతంలో భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి రైతులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చేదని, ఆ విధానంలో ప్రభుత్వం నిర్ణయిం చిన చార్జీలను చెల్లించాల్సి వచ్చేదని అన్నారు . ఇప్పుడు ఆలా కాకుండ రైతులకు ఏలాంటి రుసుములు లేకుండా అధికారులు రైతుల వద్దకే వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని అన్నారు. ఈ సదస్సులో పీకరించిన దరఖాస్తు లను ఏ రోజు కా రోజు ప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేస్తామన్నారు. రెవెన్యూ సదస్సులకు రాని వారి కోసం తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. సమస్యలను ఎలాంటి పొరపాటు లేకుండా పరి ష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిటీ, ఆర్ గౌస్, అక్తర్ అలి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూరు మండలంలో..

కట్టంగూరు:మండలంలోని ఈదులూరు, అయిటిపాముల గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. అయిటిపా ముల గ్రామంలో 243, ఈదులూరు గ్రామంలో 204 దరఖాస్తులు స్వీకరించినట్లు డిప్యూటీ తహసీల్దార్ ఫ్రాంక్లిన్ అల్‌బర్ట్ తెలిపారు. ఈదు లూరు చెరువును కొంతమంది కబ్జా చేశారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, చెరువును సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని ఈదులూ రుకు చెందిన బీజేపీ మండల ఉపాధ్యక్షుడు చిలుకుల రాములు, కొండ రమేష్, వెంకన్నాది, యాదయ్య, రాములు, చరణ్‌లు రెవెన్యూ సద స్సులో అధికారులకు దరఖాస్తులు అందజే శారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కుమార్‌రెడ్డి, రెవిన్యూ సిబ్బంది భాగ్యలక్ష్మి, ఊర్మిళ, బాల రాజు తదితరులు ఉన్నారు.

కనగల్ మండలంలో..

కనగల్: భూసమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని తహసీల్దార్ పద్మ అన్నారు. శుక్ర వారం మండలంలోని పర్వతగిరి, ఎం.గౌరారం గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ఆమె పాల్గొని పాల్గొన్నారు. భూసమస్యల పరి ష్కారం కోసం పర్వతగిరిలో 107, ఎం.గౌరా రంలో 14 ధరఖాస్తులు అందాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ పార్వతమ్మ, ఆర్ఐ సునిత, ఏఆర్ఐ యాదగిరి, విఘ్నేశ్వర్ రెడ్డి, కార్యదర్శులు వేమిరెడ్డి రాజేందర్‌రెడ్డి, చైతన్య, జూనియర్ అసిస్టెంట్లు లతీఫ్, పద్మ, సరిత మాజీ సర్పంచ్ నెలగుందరాశి ముత్తయ్య, నాయకులు నల్లబోతు శ్రీను, వరికొ ప్పుల రవి తదితరులు పాల్గొన్నారు

విద్యుత్‌శాఖలో కమీషన్ల గోల

(5వ పేజీ తరువాయి)

సుమారు 1300 పనులకు సంబంధించిన కాంట్రాక్ట్ అగ్రిమెంట్లు జరిగాయి. మరో 1,000 పనులకు సంబంధించిన అగ్రిమెంట్‌లు ఉన్నతాధి కారి సంతకం కోసం పెండింగ్‌లో ఉన్నట్లు తెలి సింది. అయితే పెండింగ్‌లో ఉన్న అగ్రిమెంట్‌లపై సంతకాలు చేయాలని కిందిస్థాయి అధికారి ఓ ఉన్నతాధికారిని కోరగా, గతంలో సంతకాలు పెట్టిన 1300 అగ్రిమెంట్‌ల కమీషన్ సంగతి తేల్చిన తరువాతనే మిగిలిన వాటిపై సంతకం చేస్తానని స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో కింది స్థాయి అధికారులు ఎటూ తేల్చుకోలేక పోతున్నారు. గత 1300 అగ్రిమెంట్ల కమిషన్ దాదాపు రూ.6లక్షల వరకు ఉన్నట్లు తెలిసింది. ఆ సొమ్ము పంపకాల విషయంలోనే అధికారుల మధ్య గొడవలు చోటుచేసుకున్నట్లు సమాచారం. పెండింగ్ అగ్రిమెంట్‌లు త్వరగా వచ్చేలా చూడా లని కాంట్రాక్టర్లు కిందిస్థాయి అధికారులపై ఒత్తిడి చేస్తుండటంతో ఉన్నతాధికారులకు, కిందిస్థాయి అధికారులకు హోరాహోరీగా పంచాయితీ జరగు తున్నట్టు తెలిసింది.

ఓ ఆర్టిజన్ పేరుతో బినామీ కాంట్రాక్ట్


నకిరేకల్ నియోజకవర్గంలోని ఓ మండలంలో ఓ ఆర్టిజన్ కార్మికుడు, ఓ విద్యుత్‌శాఖ అధికారితో కలిసి బినామీ కాంట్రాక్ట్ అవతారం ఎత్తాడు. సొమ్మును వీరిద్దరు పంచుకుంటున్నట్టు తెలిసింది. సంబంధిత మండలంలో ఏ ఈ తన పేరిట పనులు చేయించుకుంటే ఇబ్బందులు వస్తాయని భావించి ఆర్టిజన్ కార్మికు డిని ముందుపెట్టి అన్ని తానే నడుపుతూ దందా సాగిస్తున్నట్లు సర్వత్రా చర్చ సాగుతోంది. ఆ మండలా నికి మంజూరై అన్ని పనులు ఆ ఏఈ ఆర్టిజన్ కార్మికుడితో కలిసి చక్కబెట్టిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇతర కాంట్రాక్టర్లు ఆ పనుల జోలికి వెళ్ల కుండా చూస్తూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నట్లు చర్చ సాగుతోంది. జిల్లా స్థాయి అధికారులతో సంబంధాలు పెట్టుకొని కాంట్రాక్ట్ పొందుతూ నాణ్యత లేని పనులు నిర్వహిస్తున్నట్లు శాఖలో గుప్పుమంటోంది. నల్లగొండ జిల్లాలో విద్యుత్‌శాఖ అధికారుల మధ్య జరుగుతున్న పంచాయితీతో పాటు నకిరేకల్ నియోజకవర్గం లోని ఆర్టిజన్ కాంట్రాక్ట్ చేస్తున్న విషయం రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి వెళ్లినట్లు సమాచారం. కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు వసూలు చేసే బాధ్య తను ఓ ఉద్యోగి లేదా తాత్కలిక ఉద్యోగి చూస్తు న్నాడని, ఆ ఉద్యోగి నకిరేకల్ నియోజకవర్గంలోని ఆర్టిజన్ అని చర్చ సాగుతోంది. అగ్రిమెంట్‌లు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయనే విషయంపై విచారణ చేస్తే పలువురు అధికారులు, ఉద్యోగు లపై వేటుపడే అవకాశాలు ఉన్నాయి.

అలాంటిదేమి లేదు

విద్యుత్‌శాఖలో కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు తీసుకుంటారనేది అవాస్తవం. జిల్లాలో అలాం టిదేమి లేదు. అవన్నీ అసత్య ఆరోపణలు. ఎక్కడా అగ్రిమెంట్‌లు పెండింగ్‌లో లేవు. కమీ షన్ల విషయంలో గొడవలు జరుగుతున్నాయ నేది నిజం కాదు.

-వెంకటేశ్వర్లు, టీఎస్ఎస్పీడీసీఎల్ ఎస్ఈ, నల్లగొండ

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
5
శనివారం 14 జూన్ 2025




చికెన్ ధరలు	
లైవ్	124
డ్రెస్	184
స్కిన్‌లెస్	210
గుడ్డు డజన్	66

ఉష్ణోగ్రత	
గరిష్ఠం	36.0
కనిష్ఠం	23.4

ఆండాళ్ అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం

● నృసింహుడికి కొనసాగిన నిత్య కైంకర్యాలు 7





రైతులకు.. సిబిల్ గుబులు

బ్యాంకులు కచ్చితంగా అమలు చేస్తున్న సిబిల్ స్కోర్ నిబంధన రైతులకు ఇబ్బందికరంగా మారింది. ఆర్‌బీఐ నిబంధన పేరుతో పంటరుణాలకు సైతం సిబిల్ స్కోర్‌ను బ్యాంకులు పరిగణనలోకి తీసుకుంటున్నాయి. సిబిల్ స్కోర్ కనీసం 700 నుంచి 650 పాయింట్లు ఉంటేనే రైతులకు సైతం రుణాలు, ఇతర రుణాలు ఇస్తున్నారు. సిబిల్ నిబంధనతో రైతులు రుణాల కోసం ఇబ్బందిపడుతున్నారు.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)

- 650పాయింట్లు ఉంటేనే రుణం ఇస్తామంటున్న బ్యాంకులు
- మూడేళ్ల రికవరీ ట్రాక్ రికార్డును చూడనున్న బ్యాంకర్లు
- కలవరపడుతున్న చిన్న, సన్నకారు రైతులు
- రుణమాఫీ పథకంతో సిబిల్ స్కోర్ పడిపోయిందనే వాదన

సిబిల్ స్కోర్ నిబంధనతో ప్రధానంగా చిన్నసన్నకారు రైతులు రుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడింది. రుణాల రికవరీలో మూడేళ్ల ట్రాక్ రికార్డ్ చూస్తున్నామని, ఆ రికార్డు సరిగా ఉంటే రైతులకు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్నా రుణాలు ఇస్తున్నామని బ్యాంకర్లు చెబుతున్నారు.గత రుణాల చెల్లింపుల్లో ఒకటి, రెండు నెలల వ్యత్యాసం ఉన్నా రుణాలు మంజూరు చేస్తున్నామని పేర్కొంటున్నారు. అయితే చిన్న, సన్నకారు రైతులు చాలామందికి ట్రాక్ రికార్డు ఉండడం లేదు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రంలో రుణమాఫీ పథకం దశలవారీగా అమలు చేయడంతో పంటరుణాలు పొందిన రైతులందరికీ రుణాల మాఫీకి ఐదేళ్ల సమయం పట్టింది. అదే విధంగా వడ్డీల భారమూ ఎక్కువైంది. దీంతో పలువురు చిన్న, సన్నకారు రైతులు వడ్డీలు చెల్లించలేక, రుణాలు రెన్యువల్ కూడా చేయించుకోలేకపోయారు. దీంతో పెనాల్టీలు కలుపుతూ వచ్చిన బ్యాంకర్లు ఆ రైతుల ఖాతాలను డీఫాల్టర్ కింద, నిరర్థక ఆస్తుల కింద ప్రకటించారు. దీంతో ఇటీవల జరిగిన రుణమాఫీ పథకంలో సైతం ఈ రైతుల పేర్లను జాబితాల్లో చేర్చకపోవడంతో వారంతా రుణమాఫీ పథకానికి దూరమయ్యారు. అదేవిధంగా ఈ ఏడాది అమలైన రుణమాఫీ పథకం సైతం విడతల వారీగా కొనసాగడంతో రైతులంతా సకాలంలో వడ్డీగానీ, అసలుగానీ చెల్లించలేదు. దీంతో రుణఖాతాల..

- మిగతా 7వ పేజీలో...


సిబిల్ స్కోర్ ఉంటేనే రుణం ఇస్తున్నారు



రైతులకు అప్పు ఇవ్వాలన్నా బ్యాంకులో సిబిల్ స్కోర్ చూస్తున్నారు. 700 పాయింట్లు ఉంటేనే రుణాలు ఇస్తున్నారు. బంగారం తాకట్టు రుణాలకు సైతం సిబిల్ స్కోర్ పరిశీలించిన తర్వాతే రుణం మంజూరు చేస్తున్నారు. రుణమాఫీ పథకం కింద ఉన్న రైతులకు ప్రభుత్వం విడతలవారీగా మాఫీ చేసింది. దీంతో ఈ పథకం కింద అర్హులైన వారిలో ఎక్కువ మందికి సిబిల్ స్కోర్ పడిపోయింది. దీంతో వారికి కొత్త రుణాలు రాలేదు. మళ్లీ నాలుగైదు నెలలపాటు లావాదేవీలు నిర్వహించి సిబిల్ స్కోర్ పెంచుకుంటేనే రుణాలు మంజూరు చేస్తున్నారు.


- చీకూరి గోవిందరావు, రైతు, గోపాలపురం, హుజూర్‌నగర్

రైతులను ఇబ్బంది పెట్టడం సమంజసం కాదు



రైతులకిచ్చే పంటరుణాలకు సిబిల్ స్కోర్ నిబంధన విధించడం సమంజసం కాదు. దీంతో చిన్న, సన్నకారు రైతులు పెద్దసంఖ్యలో బ్యాంకు రుణాలు పొందలేక ప్రైవేట్ వడ్డీవ్యాపారులని ఆశ్రయిస్తున్నారు. సిబిల్ స్కోర్‌పై రైతులకు చాలామందికి అవగాహన లేదు. పంటరుణాల విషయంలో తక్షణం సిబిల్ స్కోర్ నిబంధనను తొలగించాలి. ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి సారించి బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలివ్వాలి.

- కక్కిరేణి నాగయ్య, రైతుసంఘం నాయకుడు, సూర్యాపేట



విద్యుత్‌శాఖలో... కమీషన్ల గోల

- ఆ సార్లు వసూళ్లలో ఘనాపాటీలు
- విద్యుత్‌శాఖలో కమీషన్ల పంచాయితీ
- గొడవలకు దారితీస్తున్న పంపకాల్లో తేడాలు

నల్లగొండ/నల్లగొండ టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ఆ సార్ల రూటే సపరేటు.. లక్షల్లో జీతాలు వస్తున్నా అమ్యామ్యాలు మాత్రం మరవడంలేదు. రైతులకు, ప్రజలకు సేవ చేయడాన్ని మరిచి కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తూ కమీషన్లు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలోని సర్కిల్ కార్యాలయంతోపాటు డివిజన్ కార్యాలయమైన నల్లగొండ, దేవరకొండ, మిర్యాలగూడలో కాంట్రాక్టర్ల దగ్గర కొందరు అధికారులు కమీషన్లు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రతీ పనికి ఓ ధర నిర్ణయించినట్టు గుప్పుమంటోంది. కాంట్రాక్టర్లు కమీషన్లు ఇస్తుండటంతో నాణ్యత లేని పనులు నిర్వహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కొద్ది రోజులుగా విద్యుత్‌శాఖ ప్రధాన కార్యాలయంలో కమీషన్ల కోసం పెద్ద ఎత్తున పంచాయితీ నడుస్తున్నట్టు సమాచారం. అంతా ఆన్‌లైన్‌లోనే, పారదర్శకంగా టెండర్లను నిర్వహించి కాంట్రాక్ట్ అప్పగిస్తున్నామనిచెబుతున్నా అధికారుల లోగుట్టు మాత్రం వేరేలా ఉంది.

లోపాయికారీ అగ్రిమెంట్లతో దందా

ఆన్‌లైన్ టెండర్లు అని చెబుతూనే కొందరు అధికారులు కాంట్రాక్టర్లతో లోపాయికారి అగ్రిమెంట్‌లతో కమీషన్లు ముక్కుపిండి వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో పంపకాల్లో తేడాలు వచ్చి అధికారులు తరచూ వారిలో వారు గొడవలకు దిగుతున్నట్లు సమాచారం.సదరు కాంట్రాక్ట్‌పనులు ఎవరికి వచ్చినా ముడుపులు చెల్లించక తప్పడంలేదని తెలుస్తోంది. చివరికి అగ్రిమెంట్ విషయంలో కూడా రూ.2వేలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. రోజూ జరిగే అగ్రిమెంట్‌ల ద్వారా వచ్చే సొమ్మును ప్రతి అధికారికి వాటా వెళ్తున్నట్టు శాఖలో గుప్పుమంటోంది. అగ్రిమెంట్ ద్వారా వచ్చే సొమ్ము నుంచి ఓ ఉన్నతాధికారికి రూ.500, ఆ తరువాత స్థాయి అధికారులకు రూ.400చొప్పున,కిందిస్థాయి వారికి రూ.200, కంప్యూటర్ ఆపరేటర్ స్థాయివారికి రూ.100చొప్పున ముడుతున్నట్టు తెలిసింది. ఈ సొమ్మును చెల్లిస్తేనే శాఖలో పని అవుతుందని కాంట్రాక్టర్లే చెబుతున్నారు. గత కొన్ని నెలలుగా విద్యుత్‌శాఖలో..

- మిగతా 8వ పేజీలో...

కాంగ్రెస్ పార్టీలోనే బడుగులకు న్యాయం

పశుసంవర్ధక, క్రీడలు, యువజనశాఖ మంత్రి వాకిటి శ్రీహరి



నకిరేకల్‌లో మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

నకిరేకల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీలోనే బడుగులకు సరైన న్యాయం జరుగుతుందని పశుసంవర్ధక, క్రీడలు, యువజనశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం నకిరేకల్‌లోని పన్నాలగూడెంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ సంస్థాగత సమావేశంలో మంత్రి మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ న్యాయం చేస్తుందని, తాను పార్టీ కార్యకర్తగా, సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, ఎమ్మెల్యేగా పనిచేశానన్నారు. కాంగ్రెస్‌కు చేసిన సేవలను గుర్తించి పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రి పదవి ఇచ్చారన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, సామాన్య కార్యకర్తగా నిబద్ధతతో పార్టీ కోసం పనిచేసిన శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వడం సంతోషకరమన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, రాష్ట్ర డెయిరీ అభివృద్ధి సంస్థ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, పన్నాల రాఘవరెడ్డి, బచ్చుపల్లి గంగాధర్‌రావు, చెవుగోని శ్రీనివాస్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు. కాగా, మంత్రి శ్రీహరి మాట్లాడుతున్న సమయంలో భారీ వర్షం వచ్చినా ఆయన ప్రసంగించారు.

మంత్రి శ్రీహరిని కలిసిన నాయకులు

నార్కట్‌పల్లి: మంత్రి శ్రీహరిని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, దూదిమెట్ల సత్తయ్య, బండా సాగర్‌రెడ్డి, వడ్డే భూపాల్‌రెడ్డి, నట్టు సత్తయ్య, జెరిపోతుల భరత్, తదితరులు ఉన్నారు.

భూ భారతిపై రైతులకు అవగాహన కల్పించాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. భూభారతి చట్టంతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, వీటిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనిపై రైతులలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత పీఏసీఎస్‌లపై ఎంతో ఉందన్నారు. ప్రతీ ఒక చైర్మన్ వారి పరిధిలోని రైతులకు చట్టాన్ని వివరించి కలిగే ప్రయోజనాలు తెలియజేయాలన్నారు. గతంలో ధరణిలో దొర్లిన లోపాలను భూభారతి ద్వారా పరిష్కరించుకోవచ్చాన్నారు. డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలులో ప్రాథమిక సహకార సంఘాలు ఎంతో కృషిచేశాయన్నారు. అయితే నాలుగు సీజన్‌ల నుంచి దీనికి సంబంధించిన కమీషన్ విడుదల కాకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వెంటనే కమీషన్ మొత్తాన్ని విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి డీఆర్‌వో అశోక్‌కుమార్, డీసీవో పత్యానాయక్, పౌరసరఫరాలశాఖ డీఎం హరీష్, పీఏసీఎస్ చైర్మన్లు ఆలకుంట్ల నాగరత్నం రాజు, తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమశాఖ డీడీగా శశికళ

నల్లగొండటౌన్,జూన్ 13(ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీడైరెక్టర్‌గా బి.శశికళ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు మెదక్ జిల్లా డీఎస్‌సీడీవోగా పనిచేస్తూ ఆమె పదోన్నతిపై నల్లగొండ ఎస్‌సీడీడీగా నియమితులయ్యారు. కాగా, కొంతకాలంగా ఖాళీగా ఉన్న డీడీ పోస్టును ఇన్‌చార్జితో నెట్టుకొస్తున్నారు. ఇన్‌చార్జి డీడీ అయిన హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్ నుంచి శశికళ బాధ్యతలు తీసుకున్నారు.

ఉద్యాన, వాణిజ్య పంటలు సాగు చేయాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



అంజీర పంటల వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

తిప్పర్తి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): రైతులు ఉద్యాన, వాణిజ్య పంటలు సాగు చేసి లాభాలను పొందాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మండల పరిధిలోని అంతయ్యగూడెం గ్రామానికి చెందిన కమలాకర్‌రెడ్డి అనే రైతు తొమ్మిది ఎకరాల్లో అంజీర పంటను 15 నెలలుగా సాగు చేస్తుండగా, పంటను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. రైతుతో మాట్లాడి పంట వివరాలు, సాగు విధానం, నీటి పారుదల విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎకరాకు సుమారు రూ.2లక్షల పెట్టుబడి వచ్చిందని, ఎకరాకు నాలుగు టన్నుల దిగుబడి వస్తోందని, తద్వారా రూ.1.20లక్ష లాభం వస్తోందని రైతు వివరించాడు. పంటకు డ్రిప్ విధానంలో సాగునీరు అందిస్తున్నాని, స్థానిక మార్కెట్‌తో పాటు బెంగుళూరు, చెన్నై వంటి నగరాలకు దిగుబడి పంపిస్తున్నట్టు తెలిపాడు. గతంలో బొప్పాయి. వంకాయ తదితర పంటలు కూడా సాగుచేసినట్టు వివరించాడు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా రైతు ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించి దాని ద్వారా మార్కెటింగ్ విధానాన్ని ముందుకు తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఉద్యానశాఖ అధికారి అనంతరెడ్డిని ఆదేశించారు. పప్పు ధాన్యాలు పండించే రైతుల పంటలకు బ్రాండింగ్ కల్పించే విషయమై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలన్నారు. అనంతరం రైతు దంపతులైన కమలాకర్‌రెడ్డి, సుగుణమ్మను కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ఆమె వెంట తహసీల్దార్ పరుశురామ్ ఉన్నారు.

ఆరోగ్యకేంద్రాల ద్వారా మరిన్ని సేవలు అందాలి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా మరిన్ని సేవలు ప్రజలకు అందాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం తిప్పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని పలు రిజిస్టర్లను పరిశీలించారు. సాధారణ ప్రసవాలు, ఏఎన్‌సీ వివరాలు మండల వైద్యాధికారి ఎం.ప్రదీప్‌బాబును అడగ్గా, శుక్రవారం వరకు 40 ఏఎన్‌సీలు, గత నెలలో ఒక సాధారణ ప్రసవం చేసినట్టు వివరించారు. సాధారణ ప్రసవాలు పెంచి రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు. అనంతరం నూతనంగా నిర్మించిన ఆస్పత్రి భవనాన్ని, మండలంలో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఆమె వెంట వైద్యులు డాక్టర్ మమత, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

ఇబ్రహీంపేటను పంచాయతీగా నోటిపై చేశాం

జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య



నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేస్తున్న డీపీవో వెంకయ్య

నార్కట్‌పల్లి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): హాలియా మునిసిపాలిటీలో గతంలో విలీనమైన ఇబ్రహీంపేట గ్రామాన్ని డీనోటిపై చేసి తిరిగి గ్రామ పంచాయతీగా చేస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య తెలిపారు. దీనికి సంబంధించిన మార్పిడి ప్రక్రియ పూర్తికావచ్చిందని పేర్కొన్నారు. శుక్రవారం నార్కట్‌పల్లి పంచాయతీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. పంచాయతీ రికార్డులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శి సుభాన్‌కు సూచనలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు ప్రతీ రోజు ఉదయం 11 గంటల లోపు డీఎస్ఆర్‌లో హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. సహేతుక కారణాలు చూపకుండా హాజరు వేయకపోతే ఆ రోజును సెలవుగా పరిగణిస్తామన్నారు. ఇదే అలవాటుగా కొనసాగితే ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులపై గ్రూప్ చార్జెస్ తీసుకుంటామని హెచ్చరించారు. వానాకాలం సీజన్‌లో పంచాయతీల పరిధిలో పారిశుధ్య వ్యవస్థను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ పౌడర్, సున్నం తదితరాలను నిల్వ ఉంచుకోవాలని, వీటన్నింటినీ టెండర్ ద్వారా జీపీలకు సరఫరా చేస్తున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శులకు పెండింగ్ బిల్లుల చెల్లింపును కమిషనర్ దృష్టికి తీసుకువెళ్తున్నామన్నారు. జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో 92శాతం ఇంటి పన్నులు వసూలు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు, మార్గదర్శకాలకు భిన్నంగా ఎవరైనా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యమకారులు

నల్లగొండ టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పెన్షన్‌తో పాటు ఇంటి స్థలం మంజూరు చేయాలని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్‌రెడ్డి, టీజేఏసీ జిల్లా నేత తోట నరసింహాచారి డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎంతోమంది పోరాట ఫలితంగా స్వరాష్ట్రం ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఉద్యమకారులను విస్మరించిందని, కాంగ్రెస్ గత ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 200 గజాల ఇంటి స్థలం, హెల్త్‌కార్డు, గౌరవ వేతనం, బస్‌పాస్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇందూరు సాగర్, గుండెబోయిన నాగేశ్వరరావు, వంటిపాక యాదగిరి, వెంకటేశం, జి.యాదగిరి, ఎల్.క్రాంతికుమార్, ధీరావత్ వీరానాయక్, బి.నర్సింహులు, రాపోలు శ్రీనివాసులు, కల్లూరి అయోధ్య, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీలకు పంపాలి

స్త్రీశిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి



వెలమకన్నె గ్రామంలో కిచెన్ గార్డెన్‌ను పరిశీలిస్తున్న కృష్ణవేణి

గట్టుప్పల్,జూన్ 13(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో 30 నెలలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని స్త్రీశిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి అన్నారు. శుక్రవారం గట్టుప్పల్ మండల పరిధిలోని వెలమకన్నె గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో 'అమ్మ మాట-అంగన్‌వాడీ' బాట లో భాగంగా పోషణ వాటిక కిచెన్ గార్డెన్ నిర్వహించారు. చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించి ఆమె మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రా ల్లో బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేస్తోందన్నారు. కార్యక్రమంలో మునుగోడు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో లావణ్యకుమారి, ఏసీడీపీవో వెంకటమ్మ, సూపర్‌వైజర్ శివేష, జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు సుభాష్ మహేష్, వీవోపీ స్వరాజ్యం, రిజ్వాన, వీ వో అధ్యక్షురాలు మీరాబీ, అంగన్‌వాడీ టీచర్స్ వనజ, సంతోష, రావుల ఎల్లప్ప, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్‌కార్డు

- ఇప్పటికే 31,550 మందికి కొత్త కార్డులు
- జిల్లా పౌరసరఫరాల అధికారి జి.వెంకటేశం



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా పౌరసరఫరాల అధికారులు అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్‌కార్డులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పౌరసరఫరాల శాఖ, రెవెన్యూశాఖ సమన్వయంతో కొత్త కార్డులు జారీ చేస్తున్నారు. 'ప్రజాపాలన'లో 41,806 దరఖాస్తులు రాగా, ఇప్పటి వరకు 31,550 కొత్త కార్డులను మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా పౌరసరఫరాల అధికారితో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ విశేషాలు ఇలా..

- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: రేషన్‌కార్డుల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి?

డీఎస్‌వో: జిల్లా వ్యాప్తంగా 41,806 దరఖాస్తులు వచ్చాయి. అందులో 819 దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించాం. ఇప్పటి వరకు 31,550 మంది దరఖాస్తులకు కొత్త కార్డులను మంజూరు చేశాం. ప్రస్తుతం ఇన్‌స్పెక్టర్ లాగిన్‌లో 9,420 దరఖాస్తులు ఉండగా, తహసీల్దార్ లాగిన్‌లో 498, డీఎస్‌వో లాగిన్‌లో 195 వరకు ఉన్నాయి. రోజుకు కొన్ని చొప్పున ఆన్‌లైన్‌లో కార్డులు మంజూరు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మూడు నెలల కాలానికి ఎంత రేషన్ బియ్యం పంపిణీ జరుగుతోంది?

డీఎస్‌వో: జిల్లాలో మూడు నెలల కాలానికి 26వేల మెట్రిక్ టన్నులకుపైగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నాం. సన్నబియ్యం చురుకుగా సాగుతోంది. ఇప్పటికే 60శాతం మేరకు బియ్యం పంపిణీ పూర్తయింది. ఈ నెలాఖరు వరకు బియ్యం పంపిణీ పూర్తిచేస్తాం.

ఆంధ్రజ్యోతి: కొత్త కార్డులు వచ్చిన వారికి బియ్యం పంపిణీ జరుగుతుందా?

డీఎస్‌వో: కొత్తగా కార్డులు మంజూరైన వారికి బియ్యం పంపిణీ జరుగుతుంది. మే నెల 20వరకు కొత్త కార్డులు జారీ అయిన వారికి రేషన్ బియ్యం అందుతుంది. ఆ తరువాత కొత్తగా వచ్చిన వారందరికీ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తాం. వారందరికీ ప్రభుత్వ ఆదేశాల మేరకు బియ్యం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తాం. ప్రస్తుతం మే నెల 20వ తేదీ వరకు కొత్త కార్డులు వచ్చిన వారికి బియ్యం పంపిణీ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎంత వరకు వచ్చింది?

డీఎస్‌వో: జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు విజయవంతంగా పూర్తయ్యాయి. 6లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వరంగ సంస్థలు కొనుగోలు చేశాయి. అందులో 5,79,125మెట్రిక్ టన్నుల దొడ్డురకాన్ని కొనుగోలు చేయగా, 21,232 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేశాం. మొత్తం 3,221మంది రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేశాం. సన్నరకం ధాన్యానికి రూ.8.91కోట్ల బోనస్ చెల్లించనున్నాం.

నేరేడుగొమ్ము ఎస్ఐగా కోటేష్ బాధ్యతలు

దేవరకొండ, జూన్ 13(ఆంధ్రజ్యోతి): నేరేడుగొమ్ము ఎస్ఐగా కోటేష్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నేరేడుగొమ్ము ఎస్ఐగా పనిచేసిన సతీష్ నల్లగొండకు బదిలీ అయ్యారు. దేవరకొండ ఎస్ఐగా పనిచేసిన కోటేష్ బదిలీపై నేరేడుగొమ్ము ఎస్ఐగా బాధ్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ కోటేష్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్‌శాఖకు అందరు సహకరించాలని కోరారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

మాడ్గులపల్లి, చింతపల్లి జూన్ 12(ఆంధ్రజ్యోతి): కొత్తగా పట్టా పొందిన రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారులు శివరామ్‌కుమార్, శ్రావణికుమారి సూచించారు. మండల కేంద్రాల్లో శుక్రవారం వారు మాట్లాడారు. ప్రభుత్వం ఎకరాకు రూ.12వేలు అందిస్తుండడంతో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పట్టాదారు పాస్‌పుస్తకంతోపాటు బ్యాంక్ అకౌంట్, ఆధార్ పత్రాలను ఏఈవోలకు అందించాలన్నారు.

పూర్తయ్యేదెప్పుడో.. కేటాయించేదెప్పుడో?

(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ రూరల్): మండలంలోని కొత్తగూడెం, లావూరి తండా, ఆలగడప గ్రామాల్లో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. లావూడితండాలో అర్హులైన వారికి కేటాయించగా కొత్తగూడెం గ్రామంలో 21 డబుల్‌బెడ్‌రూమ్‌లు పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టారు. ఆలగడప గ్రామంలో 20 ఇళ్ల నిర్మాణం చేపట్టగా అసంపూర్తిగా వదిలివేయడంతో నేటికి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. ఆలగడప గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు దరఖాస్తు చేసుకున్న వారిలో మొదటగా 62 మందిని గుర్తించి చివరిలో 31 మందిని అర్హులుగా గుర్తించడంతో ఆగ్రహించిన దరఖాస్తుదారులు డబుల్‌బెడ్ రూమ్‌ల వద్దకు చేరుకొని కొందరు పేర్లను రాసుకున్నారు.. పూర్తిస్థాయి నిర్మాణం చేపట్టలేదని గత ప్రభుత్వంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్‌బెడ్ రూమ్‌లు కేటాయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



ఆలగపడలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన డబుల్‌బెడ్రూ ఇళ్లు

అర్హులను ఎంపిక చేసి అందజేయాలి



గత ప్రభుత్వం కోట్ల రూపాయాలు ఖర్చు చేసి నిర్మించిన డబ్బులు బెడ్రూం ఇళ్ల అసంపూర్తిగా ఉండడం దర్శన మిస్తున్నాయి. ప్రభుత్వ స్పందించి నిర్మాణాలు పూర్తి చేసి అర్హులను ఎంపిక చేయాలి

నబంటు వెంకటేశ్వర్లు
సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

డబుల్‌బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులను ఎల్-1 తదుపరి, ఎల్-2లో ఎంపిక చేసే అవకాశం ఉంది. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఉంటుంది.

శేషగిరిశర్మ(ఎంపీడీవో, మిర్యాలగూడ)

జూలై 9న దేశవ్యాప్త సమ్మెకు సిద్ధం కావాలి

దామరచర్ల, జూన్ 13(ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై జూలై 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం ఆశ కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా నిర్వహించే పోరాటాల్లో ఆశాలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో భైరం దయానంద్, సీఐటీయూ నాయకులు ఎస్.పాపానాయక్, ఆశాలు డి.మహేశ్వరి, జె.పద్మ, శారదా, దేవి, కవిత, రమణకుమారి, తులసి, సుజాత, సావిత్రి, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్

వేములపల్లి, జూన్ 13(ఆంధ్రజ్యోతి): పీహెచ్‌సీల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య తగ్గిపోవడం పట్ల ఆయన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని సిబ్బంది గర్భిణులకు తగిన విధంగా కౌన్సిలింగ్ ఇచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పొందేలా ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉండడంతో గ్రామాల్లో పంచాయతీ సిబ్బందితో కలుపుకొని తగు పారిశుధ్య చర్యలు చేపట్టలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు వేణుగోపాల్‌రెడ్డి, కేస రవి, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ అరుంధతి, టీబీ ఆఫీసర్ కల్యాణ్‌చక్రవర్తి, డాక్టర్ సుచరిత, సీనియర్ అసిస్టెంట్ సోమ్లానాయక్, సూపర్‌వైజర్ శాంతమ్మ, గీతావాణి, అరుణ, నరేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలకు నరేష్



హాలియా,జూన్13(ఆంధ్రజ్యోతి): భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) 18వ జాతీయ మహాసభలకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ ఎంపికయ్యారు. ఈసందర్భంగా నరేష్ మాట్లాడుతూ జూన్ 27 నుంచి 30వ వరకు కేరళలో నిర్వహించే సంఘం జాతీయ మహాసభలకు తనను ఎంపిక చేయడం గర్వంగా ఉందన్నారు. ఈమహాసభల్లో విద్యా రంగ సమస్యల గురించి చర్చించి భవిష్యత్ ఉద్యమాల కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు.

సమాచార కమిషన్ సభ్యులుగా బీసీలకు అవకాశమివ్వాలి



మహేష్‌గౌడ్‌తో లింగంగౌడ్

మిర్యాలగూడ టౌన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి):సమాచార కమిషనర్ సభ్యులుగా బీసీలకు అవకాశమివ్వాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను కోరినట్లు బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ సమాచార కమిషన్‌లో ఇటీవల జరిపిన నియామకాల్లో బీసీలకు స్థానం దక్కలేదని, ఐదుగురు సభ్యుల్లో ఒక్క బీసీ లేకపోవడం బాధాకరమన్నారు.

వాడవాడలా బడి బాట



మిర్యాలగూడ గాంధీపార్కు పాఠశాలలో చేరిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మిర్యాలగూడ టౌన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని వాడవాడలా బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలందిస్తున్న సౌకర్యాలు వివరిస్తూ జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. హనుమాన్‌పేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు గోపన బోయిన నాగమణి, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నీరుకంటి నారాయణ, రమా శ్యాం, సుబ్బారావు పాల్గొన్నారు.

● పట్టణంలోని గాంధీపార్కు ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట, అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కురువా, ఉపాధ్యాయులు ప్రవీణ్, రాంరెడ్డి, నిర్మల, పార్వతి, వెంకటరమణ, కిరణ్, రజిత, సరిత తదితరులు పాల్గొన్నారు.

● పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపు పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు భాష్యానాయక్ ఉపాధ్యాయ సంఘ నేతలు గుత్తికొండ సుదర్శన్, కస్తూరి ప్రభాకర్, ఉషారాణి, యుగంధర్, భూలక్ష్మి, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

● వేములపల్లి : మండలంలోని ఆమనగల్లు, సల్కునూరు ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులకు నిర్వహించిన సామూహిక అక్షరభ్యాసం నిర్వహించారు. ఎంఈవో లక్ష్మణ్ నాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పరిమి రజిని పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొండయ్య, ఉపాధ్యాయులు నగేష్‌నాయక్, సైదిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, చిన్నారులు పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో భవిత కేంద్రంలో ఎంఈవో నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ఉదయ, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ మమత, ఉపాధ్యాయులు, భవిత సెంటర్ ఉపాధ్యాయులు

● హాలియా :మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు మాత్రమే పంపించాలని సీడీపీవో ఉదయశ్రీ తెలిపారు. శుక్రవారం అనుముల మండలం చల్మారెడ్డిగూడెం, కొట్టాల గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మమాట అంగన్‌వాడీబాటలో భాగంగా మొక్కలునాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చల్మారెడ్డిగూడెం హెచ్ఎం లక్ష్మి, ఆంజనేయులు, సెక్టార్ సూపర్‌వైజర్ సరిత, అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, నిర్మల, తల్లులు పాల్గొన్నారు.

● పెద్దఅడిశర్లపల్లి : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని హెచ్ఎం కేతావత్ మూనా అన్నారు. మండలంలోని బాలాజీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. అనంతరం తల్లిదండ్రులకు బడి ప్రాముఖ్యతను వివరించారు. పలువురు అంగన్‌వాడీ చిన్నారులను పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



బాలాజీనగర్ పాఠశాలలో అక్షరభ్యాసం చేస్తున్న హెచ్ఎం మున్నా, ఉపాధ్యాయులు

శిథిల భవన యజమానులకు నోటీసులు

మిర్యాలగూడ టౌన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలో శిథిలావస్థలో ఉన్న భవన యజమానులను నోటీసులు అందజేసినట్లు మునిసిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ తెలిపారు. పట్టణంలోని 30 భవనాలు శిథిలావస్థలో ఉండగా, ఆయా భవన యజమానులకు అవగాహన కల్పించడంతో పాటు నోటీసులు అందించామన్నారు. పట్టణంలోని పలు ఎన్నెస్పీ క్వార్టర్స్, కార్యాలయాల విభాగాలు శిథిలావస్థకు చేరుకోగా, వాటికి మరమ్మతు నిర్వహించాలని అధికారులకు నోటీసులు అందజేసినట్లు తెలిపారు. ఆయన వెంట టీపీఎస్ కట్టెబోయిన అంజయ్య తదితరులున్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

● డిండి మండల కేంద్రంలో తరచూ నిలిపివేత ● ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు

డిండి, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో కొన్ని నెలలుగా తరచు విద్యుత్ సరఫరాల్లో అంతరాయం ఏర్పాడుతోంది. దీంతో వినియోగదారులు అసౌకర్యానికి లోనవుతున్నారు. ప్రభుత్వ కార్యాలయ పనులపై వచ్చేవారు ఇబ్బందులుపడాల్సి వస్తుంది. అప్రకటిత విద్యుత్ సరఫరా నిలిపివేయడం వల్ల మండల కేంద్రంలో కార్యాలయ పనులపై వచ్చినవారు గంటల తరబడి వేచి ఉండవలసి వస్తుంది. రాత్రివేళలో కూడ విద్యుత్ సరఫరా నిలిపివేయడం వల్ల వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విద్యుత్‌లేక తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు రిజిస్ట్రేషన్ల కోసం సాయంత్రం 6 గంటల వరకు వేచి ఉండాల్సి వస్తుంది. విద్యుత్ ఏఈ సాయిప్రకాష్‌ను వివరణ కోరగా అచ్చంపేట నుంచి డిండికి సరఫరా అవుతున్న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి



ప్రహరీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠ శాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని షాబూనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంఈవో బాలు, లక్ష్మీనారాయణ, వీరయ్య, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రసాద్ సేవలు మరువలేనివి



సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్, మాజీ ఎమ్మెల్యే యాదగిరిరావు

దేవరకొండ, జూన్ 13(ఆంధ్రజ్యోతి): విద్యాభివృద్ధికి విశ్రాంత ఉపాధ్యాయుడు మద్దెల ప్రసాద్ సేవలు మరువలేనివని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. స్థానిక ఓ ఫంక్షన్ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే బాలునాయక్ మామ ప్రసాద్ సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రసాద్ చిత్రపటానికి ఎమ్మెల్యే బాలునాయక్, మాజీ ఎమ్మెల్యేలు ఉజ్జిని యాదగిరిరావు, పల్లా వెంకట్‌రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయుడిగా పేద విద్యార్థుల చదువులకు ప్రోత్సహించి ఆదుకున్నట్లు గుర్తు చేశారు. సంతాపసభలో బాలునాయక్ సతీమణి జ్యోతి, పల్లా నర్సింహరెడ్డి, డాక్టర్ వేణుధర్‌రెడ్డి, వంగాల ప్రతాప్‌రెడ్డి, ఆలంపల్లి నర్సింహ, వడ్త్య దేవేందర్‌నాయక్, కొర్ర రాంసింగ్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న అశోక్

మిర్యాలగూడ టౌన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): విద్యాహక్కు చట్టం అమలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీసీ యువజన సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ కోరారు. బీసీ భవన్‌లో శుక్రవారం మాట్లాడారు. పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు నీళ్లొదులుతున్నాయన్నారు. వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. విద్యాశాఖ అధికారుల ఉదాసీనతతో ప్రైవేట్ విద్య వ్యాపారంగా మారిందన్నారు. ప్రభుత్వం విద్యాహక్కు చట్టాన్ని తూచా తప్పకుండా అమలు చేయ లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు దాసరాజు జయరాజు, సిద్ధం రాజు, అంజి, గంగాధర్, ఉపేందర్, సుదర్శన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్ సాగుతో అధిక లాభాలు



ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ డ్రైవ్‌లో పాల్గొన్న అధికారులు, నాయకులు

హాలియా, జూన్13(ఆంధ్రజ్యోతి): పామాయిల్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఈశ్వర్‌నగర్ గ్రామంలో ఉద్యాన శాఖ సహకారంతో, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ అధ్వర్యంలో పగడాల చినమారిరెడ్డి పొలంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పతంజలి కంపెనీ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రైతు కేవలం ఒక్క పామాయిల్ మీదనే ఎకరానికి రూ.1,25,000 వేల నికర ఆదాయం పొందవచ్చని అంతర్ పంటలు వేస్తే అదనంగా మరో రూ.40 నుంచి 50 వేల వరకు ఆదాయం పొందవచ్చన్నారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి అనంతరెడ్డి మాట్లాడుతూ ఆయిల్‌పామ్ ఒక భవిష్యత్ పంట అని, 60-70 ఏళ్ల వరకు తిరుగులేదని, శాశ్వత నీటి వసతి ఉన్న ప్రతి రైతు పామాయిల్ చెట్లను వెంటనే నాటుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీజీఎం యాదగిరి సాగర్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి మురళి, పతంజలి జిల్లా మేనేజర్ మధుసూదన్‌రెడ్డి, పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖలో కమీషన్ల గోల

(5వ పేజీ తరువాయి)

సుమారు 1300 పనులకు సంబంధించిన కాంట్రాక్ట్ అగ్రిమెంట్లు జరిగాయి. మరో 1,000 పనులకు సంబంధించిన అగ్రిమెంట్‌లు ఉన్నతాధికారి సంతకం కోసం పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. అయితే పెండింగ్‌లో ఉన్న అగ్రిమెంట్‌లపై సంతకాలు చేయాలని కిందిస్థాయి అధికారి ఓ ఉన్నతాధికారిని కోరగా, గతంలో సంతకాలు పెట్టిన 1300 అగ్రిమెంట్‌ల కమీషన్ సంగతి తేల్చిన తరువాతనే మిగిలిన వాటిపై సంతకం చేస్తానని స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో కింది స్థాయి అధికారులు ఎటూ తేల్చుకోలేక పోతున్నారు. గత 1300 అగ్రిమెంట్ల కమిషన్ దాదాపు రూ.6లక్షల వరకు ఉన్నట్లు తెలిసింది. ఆ సొమ్ము పంపకాల విషయంలోనే అధికారుల మధ్య గొడవలు చోటుచేసుకున్నట్లు సమాచారం. పెండింగ్ అగ్రిమెంట్‌లు త్వరగా వచ్చేలా చూడాలని కాంట్రాక్టర్లు కిందిస్థాయి అధికారులపై ఒత్తిడి చేస్తుండటంతో ఉన్నతాధికారులకు, కిందిస్థాయి అధికారులకు హోరాహోరీగా పంచాయితీ జరగుతున్నట్టు తెలిసింది.

ఓ ఆర్టీజన్ పేరుతో బినామీ కాంట్రాక్ట్

నకిరేకల్ నియోజకవర్గంలోని ఓ మండలంలో ఓ ఆర్టీజన్ కార్మికుడు, ఓ విద్యుత్‌శాఖ అధికారితో కలిసి బినామీ కాంట్రాక్ట్ అవతారం ఎత్తాడు. సొమ్మును వీరిద్దరు పంచుకుంటున్నట్టు తెలిసింది. సంబంధిత మండలంలో ఏఈ తన పేరిట పనులు చేయించుకుంటే ఇబ్బందులు వస్తాయని భావించి ఆర్టీజన్ కార్మికుడిని ముందుపెట్టి అన్ని తానే నడుపుతూ దందా సాగిస్తున్నట్లు సర్వత్రా చర్చ సాగుతోంది. ఆ మండలానికి మంజూరై అన్ని పనులు ఆ ఏఈ ఆర్టీజన్ కార్మికుడితో కలిసి చక్కబెట్టిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇతర కాంట్రాక్టర్లు ఆ పనుల జోలికి వెళ్లకుండా చూస్తూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నట్లు చర్చ సాగుతోంది. జిల్లా స్థాయి అధికారులతో సంబంధాలు పెట్టుకొని కాంట్రాక్ట్ పొందుతూ నాణ్యత లేని పనులు నిర్వహిస్తున్నట్లు శాఖలో గుప్పుమంటోంది. నల్లగొండ జిల్లాలో విద్యుత్‌శాఖ అధికారుల మధ్య జరుగుతున్న పంచాయితీతో పాటు నకిరేకల్ నియోజకవర్గంలోని ఆర్టీజన్ కాంట్రాక్ట్ చేస్తున్న విషయం రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి వెళ్లినట్లు సమాచారం. కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు వసూలు చేసే బాధ్యతను ఓ ఉద్యోగి లేదా తాత్కలిక ఉద్యోగి చూస్తున్నాడని, ఆ ఉద్యోగి నకిరేకల్ నియోజకవర్గంలోని ఆర్టీజన్ అని చర్చ సాగుతోంది. అగ్రిమెంట్‌లు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయనే విషయంపై విచారణ చేస్తే పలువురు అధికారులు, ఉద్యోగులపై వేటుపడే అవకాశాలు ఉన్నాయి.

అలాంటిదేమి లేదు

విద్యుత్‌శాఖలో కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు తీసుకుంటారనేది అవాస్తవం. జిల్లాలో అలాంటిదేమి లేదు. అవన్నీ అసత్య ఆరోపణలు. ఎక్కడా అగ్రిమెంట్‌లు పెండింగ్‌లో లేవు. కమీషన్ల విషయంలో గొడవలు జరుగుతున్నాయనేది నిజం కాదు.

-వెంకటేశ్వర్లు, టీఎస్ఎస్పీడీసీఎల్ ఎస్ఈ, నల్లగొండ

ఆస్పత్రి మూశారు.. గేట్లు తెరిచే ఉంచారు



తెరిచి ఉంచిన పీహెచ్‌సీ గేట్లు

కొండమల్లేపల్లి, జూన్ 13(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సాయంత్రం సిబ్బంది మూసివేశారు. అయితే కేంద్రాన్ని మూసివేసిన తర్వాత కూడా గేట్లు మూసి వేయకుండా అలాగే తెరిచే ఉంచారు. కనీసం వాచ్‌మన్ కూడా లేకుండా గేట్లు తెరిచి ఉంచడం వల్ల రాత్రి సమయంలో అసాంఘిక కార్యక్రమంలో జరిగే ఆస్కారముందని పలువురు పేర్కొంటున్నారు.ఉన్నతాధికారులు స్పందించివాచ్‌మన్‌ను నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి



ఆర్యవైశ్య మండల కమిటీని సన్మానిస్తున్న జిల్లా అధ్యక్షుడు

చింతపల్లి, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్యులు సమష్టిగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్ సూచించారు. వేంకటేశ్వరనగర్(మాల్)లో శుక్రవారం నిర్వహించిన సంఘం చింతపల్లి మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైశ్య సంఘం సమస్యల సాధన కోసం పార్టీలకతీతంగా సహకరించాలన్నారు. సమాజంలోని ఆర్యవైశ్యులంతా కలిసిమెలిసి ఉండి రాజకీయ, ఆర్థిక సామాజిక రంగాల్లో పదవులు పోషించినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వందనపు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా పూరె సురేష్, కోశాధికారిగా కొరివి రవి, ఉపాధ్యక్షుడిగా మనాల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని శాల్వాతో సన్మానించారు. కార్యక్రమంలో పూరె లక్ష్మణ్, వాసా శ్రీనివాస్, లగిశెట్టి శ్రీనివాస్, ముచ్చర్ల యాదగిరి, మంచికంటి ధనుంజయ్య, కొండూరి పవన్‌కుమార్, నగేష్ పాల్గొన్నారు.